http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 8 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 80088 17828**



## ఏఐ ప్రమాణాలకు దిక్సూచిగా

# తెలంగాణ

- వనరులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నాం
- పరిశ్రమలు స్వచ్ఛమైన ఇంధనాన్నే వాడాలి
- గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్‌లో భట్టి విక్రమార్క
- వ్యవసాయానికి, సామాన్యులకు దక్కాల్సిన నీటితో సాంకేతికత ఎప్పుడూ పోటీ పడకూడదు

హైదరాబాద్

కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా పర్యావ రణ పరిరక్షణ, సామాజిక ప్రయోజనాలను జోడించి తెలంగాణ ఏఐ ప్రమాణా లకు దిక్సూచిగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్‌ను పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. 'ఏఐ అంటే కేవలం క్లౌడ్ కంప్యూటింగ్, సర్వర్లు మాత్రమే కాదు. దీని వెనుక విద్యుత్, నీరు, భూమి, మానవ వనరుల భాగస్వామ్యం ఉంటుందని ప్రభుత్వం గుర్తించింది. నీరు, విద్యుత్తును హరిస్తూ ఏఐని నిర్మించడం కాకుండా, పునరుత్పాదక ఇంధనం, వనరులను బాధ్యతాయుతంగా నిర్వహి స్తున్నాం' అని భట్టి తెలిపారు. - మిగతా3లో

# మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..

- భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు
- ఈ వారం ఆస్ట్రేలియాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- మెల్‌బోర్న్‌లో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు
- ఈవెంట్‌కు 30,000 మంది వస్తారని అంచనా వేస్తున్న అధికారులు
- భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు విలువలపై ఆధారపడ్డవని చెప్పిన హైకమిషనర్
- క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారంపై దృష్టి సారించిన ఇరు దేశాలు





## ఒక్క కారు పాడైందని


# నిరూపించండి

- ఈ20 పెట్రోల్‌పై గడ్కరీ సవాల్
- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం జరగలేదన్న గడ్కరీ
- విమర్శలను పెయిడ్ ప్రచారంగా అభివర్ణించిన కేంద్ర మంత్రి
- మైలేజీ తగ్గడంపై సోషల్ మీడియాలో వినియోగదారుల ఆందోళన

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు

# ఆర్థిక ఉగ్రవాదులు

- కేసీఆర్ వాదనలో బలం ఉంటే సభకు రావాలని పిలుపునిచ్చిన సీఎం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దామని పిలుపు
- కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదన్న ముఖ్యమంత్రి
- కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారు
- మేడిగడ్డ బ్యారేజ్ నిర్మిస్తే నిలబడదని ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారు



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో కేసీఆర్ ఆలోచనలు మారాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని వ్యాఖ్యానించారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి నిధులు కొల్లగొట్టడానికి కేసీఆర్ స్కీమ్ అని ఆరోపించారు. ప్రజాభవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారని, మేడిగడ్డ బ్యారేజ్ నిర్మిస్తే నిలబడదని ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారని సీఎం వెల్లడించారు. వేమనపల్లి వద్ద బ్యారేజీ నిర్మిస్తే కొంతమేర పర్వాలేదని చెప్పారు. విశ్రాంత ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను కేసీఆర్ పక్కన పెట్టారని సీఎం అన్నారు. కేసీఆర్‌కు కావాల్సిన విధంగా నివేదిక ఇవ్వాలని వ్యాప్కోస్‌కు చెప్పారని తెలిపారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను రూ.81 వేల కోట్లకు పెంచారని వెల్లడించారు. ప్రాజెక్టు అంచనా రూ.1.47 లక్షల కోట్లకు పెరిగిందని కాగ్ నివేదిక ఇచ్చిందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు కింద ఆయకట్టు, నీళ్లు సహా ఏదీ పెరగలేదని వెల్లడించారు. డిజైన్, ప్రణాళిక, నాణ్యత పాటించి ఉంటే చర్చించే పరిస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తన బ్రెయిన్ చైల్డ్ అని కేసీఆర్ స్పష్టంగా చెప్పారని సీఎం గుర్తుచేశారు. ప్రాజెక్టు చేపట్టిన ఏడాదిలోనే నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని తెలిపారు. మేడిగడ్డ వద్ద సీసీ బ్లాకులను సరిచేయాలని ప్రాజెక్టు ఈఈ రమణారెడ్డి 2020లో లేఖ రాశారని చెప్పారు. - మిగతా3లో

# ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..




- భారత్‌తో 200 మిలియన్ డాలర్ల డీల్
- ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు విక్రయించేందుకు భారత్ ఒప్పందం
- సుమారు రూ.1900 కోట్లతో డీల్
- ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత బ్రహ్మోస్ కొన్న మూడో దేశం ఇండోనేషియా
- ఆస్త్రా క్షిపణులు, సాంకేతిక బదిలీపైనా కీలక ఒప్పందాలు
- భారత్, రష్యా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణి అభివృద్ధి



## దేశంలో స్కూల్ డ్రాప్‌అవుట్లు తగ్గుముఖం

- విద్యారంగంలో కీలక పురోగతి– కేంద్రం నివేదిక
- 2025–26లో ప్రాథమిక నుంచి సెకండరీ వరకు డ్రాప్‌అవుట్ రేటు గణనీయంగా తగ్గినట్లు కేంద్ర విద్యాశాఖ నివేదిక
- దాటిన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02కోట్ల మార్కు
- పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం



## ముఖ్యమంత్రి పర్యటనలను

## డిజిటల్ గవర్నెన్స్‌తో

# సమస్యకు చెక్




- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు
- కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు డిజిటలైజ్ చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- సమయానికి జీతాలు ఇవ్వని ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష

హైదరాబాద్

మరింత పారదర్శకత కోసం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా - మిగతా3లో




## ఎస్ఎస్‌బీకి

# 'సిటీ గన్'

- ఉగ్రం యూ--51 పేరుతోఅసాల్ట్ రైఫిల్..
- హైదరాబాద్‌కుచెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా సంస్థ రూపకల్పన
- వారంలో సశస్త్ర సీమా బల్‌కు 200 ఆయుధాలు

హైదరాబాద్

రాజధాని నగరంలోని జూబ్లీహిల్స్‌కు చెందిన ద్విపా డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన 'ఉగ్రం యూ–51' అనే అసాల్ట్ రైఫిల్.. సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) నుంచి భారీ ఆర్డర్ దక్కించుకుంది. ఇప్పటికే వివిధ కేంద్ర సాయుధ బలగాలకు వివిధ రకాల తుపాకుల్ని సరఫరా చేసిన ద్విపా సంస్థ ఇప్పుడు ఎస్ఎస్‌బీకి 200 యూ--51లు సరఫరా చేయనుంది. పుణెలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (డీఆర్‌డీఓ) అనుబంధ సంస్థ - మిగతా3లో

# దేశంలో స్కూల్ డ్రాప్అవుట్లు తగ్గుముఖం

దేశంలోని పాఠశాల విద్యా వ్యవస్థలో 2025-26 విద్యా సంవత్సరంలో కీలకమైన పురోగతి నమోదైంది. ముఖ్యంగా విద్యార్థుల స్కూల్ డ్రాప్అవుట్ రేటు గణనీయంగా తగ్గగా, సెకండరీ స్థాయిలో చేరికలు, కొనసాగింపు రేట్లు మెరుగుపడ్డాయి. అలాగే దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్ల మార్కును దాటింది. ఈ వివరాలను కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యూడైస్ ప్లస్ (ఖణ×ూజం) 2025-26 నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం గత మూడు విద్యా సంవత్సరాలతో పోలిస్తే 2025-26లో విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే పరిస్థితి గణనీయంగా తగ్గింది.



**డ్రాప్అవుట్ రేటులో స్పష్టమైన తగ్గుదల**

ప్రిపరేటరీ స్థాయిలో 2024-25లో 2.3 శాతంగా ఉన్న డ్రాప్అవుట్ రేటు 2025-26లో 1.8 శాతానికి తగ్గింది. సెకండరీ స్థాయిలో ఇది 8.2 శాతం నుంచి 7 శాతానికి పడిపోయింది. అన్ని స్థాయిల్లోనూ ఈ తగ్గుదల కనిపించడం విద్యార్థులను చదువులో కొనసాగించే ప్రభుత్వ చర్యలు ఫలిస్తున్నాయని విద్యాశాఖ పేర్కొంది.

**కొనసాగింపు రేటు మెరుగుదల**

మిడిల్ స్థాయిలో విద్యార్థుల రిటెన్షన్ రేటు 82.8 శాతం నుంచి 83.7 శాతానికి పెరిగింది. సెకండరీ స్థాయిలో ఇది 47.2 శాతం నుంచి 51.9 శాతానికి చేరింది. అయితే ఫౌండేషన్, ప్రిపరేటరీ స్థాయిల్లో మాత్రం స్వల్ప తగ్గుదల నమోదైంది. అయినప్పటికీ గత మూడేళ్లలో నమోదైన పురోగతి కొనసాగుతోందని నివేదిక పేర్కొంది.

**సెకండరీ పాఠశాలల పెరుగుదలతో ప్రయోజనం**

దేశవ్యాప్తంగా సెకండరీ విద్య అందించే పాఠశాలల సంఖ్య పెరగడం వల్ల విద్యార్థులకు చదువు అందుబాటులోకి రావడంతో పాటు మధ్యలోనే చదువు మానేయకుండా కొనసాగించే అవకాశం పెరిగిందని విద్యాశాఖ తెలిపింది. ఇదే రిటెన్షన్ రేటు మెరుగుపడటానికి ప్రధాన కారణంగా పేర్కొంది. సెకండరీ స్థాయిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (+జు=) కూడా గణనీయంగా పెరిగింది. 2024-25లో 68.5 శాతంగా ఉన్న ఈ నిష్పత్తి 2025-26లో 71.7 శాతానికి చేరింది. దీంతో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత తరగతుల్లో చేరుతున్నట్లు స్పష్టమవుతోంది.

**1.02 కోట్లకు చేరిన ఉపాధ్యాయుల సంఖ్య**

విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా పాఠశాల ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్లను దాటింది. 2022-23తో పోలిస్తే 2025-26లో ఉపాధ్యాయుల సంఖ్య 8.3 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఉపాధ్యాయుల పెరుగుదలతో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి మెరుగుపడటంతో పాటు ప్రాంతాల మధ్య ఉన్న కొరతను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని కేంద్ర విద్యాశాఖ తెలిపింది.

**పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం**

ఇక కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2025-26 ప్రకారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరులో చండీగఢ్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. చండీగఢ్ ఒక్కటే 'ఉత్తమ్-3' గ్రేడ్ సాధించింది. పంజాబ్, కేరళ, ఢిల్లీతో పాటు దాద్రా నగర్ హవేలీ-డమన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతం తదుపరి స్థాయిలో నిలిచాయి. అయితే ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా అత్యున్నత 'ఉత్కర్ష్', 'ఉత్తమ్-1', 'ఉత్తమ్-2' గ్రేడ్లను అందుకోలేకపోయింది.

**జిల్లాల పనితీరులోనూ పురోగతి**

జిల్లాల వారీగా పరిశీలించినప్పటికీ అత్యున్నత 'ఉత్కర్ష్' గ్రేడ్ ఏ జిల్లాకూ దక్కలేదు. అయితే ఒక జిల్లా 'ఉత్తమ్-1', 19 జిల్లాలు 'ఉత్తమ్-2' గ్రేడ్ సాధించాయి. గత ఏడాదితో పోలిస్తే మంచి గ్రేడ్ సాధించిన జిల్లాల సంఖ్య పెరిగినట్లు నివేదిక తెలిపింది. మొత్తం 462 జిల్లాలు తమ పనితీరును మెరుగుపరుచుకోగా, వాటిలో 50 జిల్లాలు ఒక గ్రేడ్ నుంచి మరో మెరుగైన గ్రేడ్కు చేరుకున్నాయి. ఉత్తమ్-2 గ్రేడ్ సాధించిన జిల్లాల్లో ఢిల్లీ నుంచి నాలుగు, పంజాబ్ నుంచి ఏడు, కేరళ నుంచి మూడు, మహారాష్ట్ర నుంచి రెండు జిల్లాలు ఉన్నాయి. చండీగఢ్, డయ్యూ, హిమాచల్ ప్రదేశ్లోని హమీర్పూర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

**70 సూచికల ఆధారంగా అంచనా**

పెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్లో విద్యా ఫలితాలు, పాఠశాలలకు చేరువ, మౌలిక వసతులు, సమాన అవకాశాలు, పరిపాలన, ఉపాధ్యాయుల శిక్షణ వంటి ఆరు ప్రధాన విభాగాల్లోని 70 సూచికల ఆధారంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేశారు. జిల్లాల స్థాయిలో కూడా ఇదే తరహా ప్రమాణాలతో మూల్యాంకనం చేపట్టారు. ఏదేమైనా 2025-26 విద్యా సంవత్సరంలో డ్రాప్అవుట్ రేటు తగ్గడం, సెకండరీ స్థాయిలో చేరికలు పెరగడం, ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం వంటి అంశాలు దేశ విద్యా రంగంలో సానుకూల మార్పులకు సంకేతాలుగా కేంద్ర విద్యాశాఖ నివేదిక పేర్కొంది.

# ముఖ్యమంత్రి పర్యటనలను మేము నియంత్రించాలా?

కరూర్ తొక్కిసలాటపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే వేసిన పిటిషన్?పై మంగళవారం సుప్రీంకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. 'సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా?' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశపౌరులందరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, దానిపై ఆంక్షలు విధించాలా? అంటూ ప్రశ్నించింది. సీఎం విజయ్? జులై 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. తొక్కిసలాట సమయంలో మరణించిన వారి కుటుంబాలతో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలోనే, సీఎం విజయ్?, మంత్రి అధవ్? అర్జున సహా ఇతర నిందితులు బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని, బాధిత కుటుంబాలతో వారు జరిపే చర్చలను కూడా నియంత్రించాలని కోరుతూ డీఎంకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఈ పిటిషన్ను విచారించేందుకు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ అలోక్ల ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీనితో పిటిషనర్ తరపు న్యాయవాది దీనిని ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరారు. అందుకు ధర్మాసనం అంగీకరించింది. అయితే చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను ఆశ్రయించే స్వేచ్ఛను పిటిషనర్?కు కల్పించింది. గతేడాది కరూర్? తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో జులై 10న సీఎం విజయ్ కరూర్ తొక్కిసలాట మరణించిన వారి కుటుంబాలకు పరిహారం (ఎక్స్గ్రేషియా), కారుణ్య నియామక పత్రాలను పంపిణీ చేయాలని తలపెట్టారు. ఈ నేపథ్యంలోనే డీఎంకే ఈ అత్యవసర పిటిషన్?ను దాఖలు చేయడం గమనార్హం.



**కోర్టులో జరిగిన వాదోపవాదాలు**

డీఎంకే తరఫున సీనియర్ అడ్వకేట్ రంజిత్ కుమార్ తన వాదనలు వినిపించారు. తమిళనాడు మంత్రులు బహిరంగ ప్రకటనలు చేస్తూ, కరూర్ తొక్కిసలాట కేసుపై ఒక ప్రత్యేకమైన కథనాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఈ కేసును సీబీఐకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ వాదనపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "ముఖ్యమంత్రి పర్యటనలను సుప్రీంకోర్టు నియంత్రించాలని, ఆయన రూట్ మ్యాప్ను న్యాయస్థానం ఖరారు చేయాలని మీరు కోరుకుంటున్నారా" అని ప్రశ్నించారు. దీనికి రంజిత్ కుమార్ వివరణ ఇస్తూ, తాము బాధితులకు పరిహారం అందించడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే సీఎం, ఇతర మంత్రులు కేసు మెరిట్స్పై వ్యాఖ్యలు చేయకుండా నిలువరించాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు.

దీనిపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "అంటే వాక్ స్వాతంత్ర్యంపై మేము స్టే ఇవ్వాలని మీరు కోరుతున్నారా? వారి మాటలకు మీ మాటలతోనే సమాధానం ఇవ్వండి. సీబీఐ విచారణకు ఆదేశించిన కేసులో, ఒక రాజకీయ ప్రత్యర్థిని చేర్చి, ఒకదాని తర్వాత ఒకటిగా ఆదేశాలు జారీ చేయడానికి సుప్రీంకోర్టు ఎలా అనుమతిస్తుంది?"? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్?గ్రేషియా, కారుణ్య నియామక ఉత్తర్వులు అందించడం వల్ల విచారణ ఎలా ప్రభావితం అవుతుంది? అని న్యాయమూర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "మీరు బాగా ఆలోచించే ఈ పిటిషన్?ను వేశారా?" అని సీనియర్? అడ్వకేట్? రంజిత్ కుమార్?ను జస్టిస్? విశ్వనాథన్ ప్రశ్నించారు.

దీనికి రంజిత్ కుమార్ సమాధానమిస్తూ, విజయ్? ఈ కేసులో డ్యూయెల్ రోల్ పోషిస్తున్నారని అన్నారు. ఒక వైపు ఈ కేసులో నంబర్?-1 నిందితుడిగా ఉన్న విజయ్?, మరోవైపు ముఖ్యమంత్రిగా ఉండి బాధితులకు పరిహారం అందించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే జస్టిస్ విశ్వనాథన్ ఆ వాదనలను అడ్డుకున్నారు. ఎఫ్ఐఆర్లోని నిందితుల పేర్లలో విజయ్ పేరు లేదని స్పష్టం చేశారు. "ఎవరు నంబర్ వన్ నిందితుడు మీ పిటిషన్లో కానీ, గత ప్రభుత్వం నమోదు చేసిన ఎఫ్ఐఆర్లో గానీ విజయ్?ను నిందితుడిగా పేర్కొనలేదు. దయచేసి మీరు చెబుతున్న వివరాలను సరిచూసుకోండి" అని సూచించారు.


మరోవైపు రెస్పాండెంట్స్ (విజయ్ తరఫు న్యాయవాది) తరఫు సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట కేసులో సీఎం విజయ్ నిందితుడు కాదని పేర్కొన్నారు. ఇది విన్న జస్టిస్ విశ్వనాథన్ డీఎంకే తరఫు న్యాయవాదితో మాట్లాడుతూ, "ఈ కేసులో నిందితులుగా ఉన్న కొందరు మంత్రులు మాత్రమే, ముఖ్యమంత్రి కాదు. మీరు కోర్టును రాజకీయ పోరాట వేదికగా ఎందుకు మారుస్తున్నారు? ఈ పిటిషన్?ను విచారణ చేయడానికి మేము సిద్ధంగా లేము. అందుకే పిటిషన్ను ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నాం" అని అన్నారు.

దీనితో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన జస్టిస్ (రిటైర్డ్) అజయ్ రస్తోగి నేతృత్వంలోని కమిటీ ముందు ఈ విషయాన్ని లేవనెత్తే అవకాశం ఇవ్వాలని రంజిత్ కుమార్ కోరారు. అలాగే కేసుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జునపై కోర్టు ధిక్కారణ పిటిషన్? దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వాదనలు అన్నీ విన్న ధర్మాసన డీఎంకే పిటిషన్?ను కొట్టివేసింది.

## చాట్జీపీటీలో అంతరాయం..
## ఆగిపోయిన ఇమేజ్ జనరేషన్ సేవలు

ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేదిక చాట్జీపీటీలో ఇమేజ్ జనరేషన్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం ఏర్పడింది. మంగళవారం వినియోగదారులు ప్రాంప్ట్లు నమోదు చేసినప్పటికీ, ఇమేజ్లు జనరేట్ కాకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యను గుర్తించామని, దీనిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నామని మాతృసంస్థ ఓపెన్ఏఐ వెల్లడించింది. ఉదయం నుంచి చాట్జీపీటీ ఇమేజ్ జనరేషన్ విభాగంలో అధిక సంఖ్యలో సాంకేతిక లోపాలు తలెత్తినట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఇంజినీర్లు సమస్యను చక్కదిద్దే ప్రక్రియను ప్రారంభించారు. ఈ అంతరాయం డాల్-ఈ ఆధారిత ఇమేజ్ క్రియేషన్ టూల్స్పై ప్రభావం చూపిందని, పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని పేర్కొంది. కస్టమ్స్ జీపీటీ, చాట్జీపీటీ, ఫెడ్ రాంప్ కోడెక్స్, ఇమేజ్ జనరేషన్, వర్క్ స్పేస్ అనలటిక్స్, కన్వర్సేషన్ సెర్చ్ వంటి సేవల్లో కూడా సమస్య వచ్చిందని కంపెనీ తెలిపింది. యూజర్ల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపింది. దీనిపై తమ బృందం పని చేస్తోందని పేర్కొంది. ఇప్పటికే చాట్ జీపీటీ సేవలను పునరుద్ధరించామని తెలిపింది. మిగిలిన సేవలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కంపెనీ వెల్లడించింది. ఈ సాంకేతిక సమస్యపై డౌన్డెటెక్టర్ వంటి ప్లాట్ఫామ్లలో వినియోగదారుల నుంచి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క భారతదేశంలోనే వందకు పైగా ఫిర్యాదులు నమోదైనట్లు సమాచారం. ఉచిత మరియు ప్రీమియం పెయిడ్ యూజర్లు అందరూ ఈ సమస్యను ఎదుర్కొన్నారు.

## ఒక్క కారు పాడైందని నిరూపించండి



దేశంలో 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20) వినియోగం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. ఈ20 పెట్రోల్ కారణంగా కనీసం ఒక్క కారు పాడైందని నిరూపించాలని ఆయన విమర్శకులకు సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారాన్ని ఆయన "పెయిడ్ క్యాంపెయిన్"గా అభివర్ణించారు. ఇంధన దిగుమతుల కోసం దేశం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, ఇథనాల్ ఉత్పత్తి ద్వారా రైతులకు రూ. 45,000 కోట్ల అదనపు ఆదాయం లభిస్తోందని ఆయన వివరించారు. ఇంధన దిగుమతులను తగ్గించుకుంటూ, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకాన్ని వేగవంతం చేస్తోంది. నిర్దేశించుకున్న గడువు కంటే ముందే, 2026 ఏప్రిల్ నాటికి జు20 లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చెరకు పిప్పి, నూకలు, మొక్కజొన్నల నుంచి ఇథనాల్ను ఉత్పత్తి చేస్తున్నారు. అయితే, ఈ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గుతోందని, పాత వాహనాల ఇంజిన్లపై ఇది దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని సోషల్ మీడియా వేదికగా కొందరు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం, వాహన తయారీ సంస్థలు ముక్తకంఠంతో తోసిపుచ్చుతున్నాయి. ఇథనాల్ కలపడం వల్ల మైలేజీలో 2 నుంచి 5 శాతం వరకు స్వల్ప తగ్గుదల ఉండవచ్చని, అంతకు మించి ఇంజిన్కు ఎలాంటి ప్రమాదం ఉండదని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి గతంలోనే స్పష్టం చేశారు. మారుతి సుజుకి, టయోటా, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ సంస్థలు సైతం జు20 వినియోగానికి మద్దతు తెలిపాయి. లక్షలాది పాత వాహనాలకు సర్వీసింగ్ నిర్వహించినా, ఇథనాల్ వల్ల తలెత్తిన సమస్యలు ఏవీ గుర్తించలేదని మారుతి సుజుకి వెల్లడించింది. కల్తీ ఇంధనం వల్ల పాడైన కారును చూపిస్తూ, అది జు20 ప్రభావమేనని ప్రచారం చేస్తున్న ఒక వైరల్ వీడియోను టయోటా సంస్థ ఇప్పటికే ఖండించింది.

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు




రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ఇండోనేషియాకు సుమారు 200 మిలియన్ డాలర్ల (రూ.1,900 కోట్లు) విలువైన రెండు బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్యాటరీలను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఇరు దేశాల మధ్య జరిగిన పలు కీలక రక్షణ ఒప్పందాల్లో భాగంగా ఈ డీల్ ఖరారైంది. ఈ ఒప్పందంతో బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసిన మూడో విదేశీ కస్టమర్గా ఇండోనేషియా నిలిచింది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ మూడు బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, ఈ ఏడాదే వియత్నాం కూడా బ్రహ్మోస్ కొనుగోలుకు అంగీకరించింది. తాజా ఒప్పందంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన రక్షణ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఈ డీల్ కేవలం బ్రహ్మోస్ క్షిపణులకే పరిమితం కాలేదు. ఆస్త్రా ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థలు, కీలకమైన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, సముద్ర భద్రత వంటి అంశాలపై కూడా ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. గత ఏడాది నవంబర్లో జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రుల సమావేశంలోనే ఈ ఒప్పందాలపై చర్చలు మొదలయ్యాయి. భారత్కు చెందిన డీఆర్డీవో, రష్యాకు చెందిన ఎన్పీవో మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. ఇది భారత త్రివిధ దళాల్లోనూ సేవలందిస్తోంది. భారత్ మరో అరడజను దేశాలతో బ్రహ్మోస్ అమ్మకాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాధారణంగా ఒక బ్రహ్మోస్ బ్యాటరీలో 4 లాంచర్లు ఉంటాయి. ఒక్కో లాంచర్ పై 3 రెడీ టు ఫైర్ బ్రహ్మోస్ క్షిపణులు ఉంటాయి. ఆ లెక్కన ఒక బ్యాటరీలో మొత్తం 12 క్షిపణులు ఉంటాయి. వీటిని కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

## మెల్బోర్న్లో మోదీ మేనియా..



ప్రధాని నరేంద్ర మోదీ ఈ వారాంతంలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జూలై 9న జరిగే 'మెల్బోర్న్ మీట్స్ మోదీ' ప్రవాస భారతీయ కార్యక్రమానికి రికార్డు స్థాయిలో జనం హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ పర్యటనపై ఆస్ట్రేలియాలోని భారత సమాజంలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ నగేష్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. "ప్రధాని మోదీకి ఇక్కడ విపరీతమైన ఆదరణ ఉంది. మార్వెల్ ఎరీనాలో జరిగే ఈవెంట్కు 25,000 నుంచి 30,000 మంది హాజరవుతారని భావిస్తున్నాం. కానీ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. పరిమిత స్థలం కారణంగా చాలా మందికి అవకాశం కల్పించలేకపోయాం" అని ఆయన వివరించారు. కొన్నేళ్ల క్రితం సిడ్నీలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో నాటి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, మోదీని 'ది బాస్' అని సంబోధించిన విషయాన్ని నగేష్ సింగ్ గుర్తుచేశారు. ఈసారి మెల్బోర్న్ ఈవెంట్ అంతకుమించి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని కూడా ప్రసంగిస్తారని తెలిపారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆధారపడ్డవని, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని సింగ్ అన్నారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు వార్షిక సదస్సులో పాల్గొంటారు. అదేవిధంగా, క్రికెట్ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారాన్ని విస్తరించాలని రెండు దేశాలు భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడా విజ్ఞానం, సాంకేతికత, నిర్వహణ వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, దానిని 'క్వాడ్' కూటమితో పోల్చడం సరికాదని నగేష్ సింగ్ స్పష్టం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గణనీయంగా పెరుగుతోందని, క్వాడ్ అనేది నాలుగు దేశాలతో కూడిన ప్రత్యేక ఏర్పాటు అని ఆయన వివరించారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులు

-మొదటిపేజీ తరువాయి
ఈఈ లేఖ పట్టించుకోకుండా ప్రాజెక్టు సంస్థ మరమ్మతులు చేపట్టలేదన్నారు. గోదావరి వరదకు 2022లో కన్నెపల్లి పంపుహౌస్‌లు మునిగాయని గుర్తుచేశారు.

**మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిది**

ఈ విషయం పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయని సీఎం వెల్లడించారు. బ్యారేజీల నిర్మాణానికి ముందు భూమిలో పరీక్షలు చేయలేదన్నారు. ఒక బ్యారేజీ నుంచి ఎత్తిపోస్తే మూడు బ్యారేజీలవి వరుసగా ఎత్తాలన్నారు. ఇసుక మేటలపై నిర్మించడం వల్ల నిల్వ చేసిన నీటి ఒత్తిడికి బ్యారేజీ కుంగిందని వెల్లడించారు. నాలుగు పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నారని తెలిపారు. గోదావరి జలాల ఎత్తిపోతలకు మేడిగడ్డ బ్యారేజీ వెన్నుపూస లాంటిదని ప్రస్తావించారు. వెన్నుపూస దెబ్బతింటే చేసేదేమీ ఉండదని సీఎం అన్నారు. నీళ్లు అలా వస్తే ఇలా పోతాయన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు.

**కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమే**

వారం రోజులు ఇస్తే తడాఖా చూపిస్తానని సవాళ్లు విసురుతున్నారని కేసీఆర్ మిడిమిడి జ్ఞానం ఉన్నవారిని పంపితే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం ప్రస్తావించారు. ప్రాజెక్టు కూలిందని మహదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు పెట్టిందే కేసీఆర్ ప్రభుత్వమని గుర్తుచేశారు. నాణ్యత లోపం వల్ల కాళేశ్వరం కూలిందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ జరిగిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్, కేటీఆర్ సహా అధికారులందరినీ కమిషన్ విచారించిందని పేర్కొన్నారు.
నిపుణుల సూచనల మేరకు బ్యారేజీ గేట్లు పైకి ఎత్తి ఉంచామని వెల్లడించారు. గోదావరి నీళ్లు ఆపితే ప్రాజెక్టు నిండి బరువు పడి మరింత కుంగుతుందన్నారు. భూమి కుంగితే




బ్యారేజీ పోతుందని, భద్రాచలం వరకు కొట్టుకుపోతుందిని సీఎం వెల్లడించారు. నిపుణులు ఇచ్చిన సమస్య పరిష్కారం అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

**కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబం**

కరవు వస్తే కాళేశ్వరం ప్రజలకు పనికొస్తుందని చెబుతున్నారు. తాటిచెట్టులా పెరిగితే సరిపోదు తలకాయలో గుజ్జు ఉండాలని సీఎం విమర్శించారు. ఎల్‌నినో వల్ల కరవు వస్తే వర్షాలు, వరదలు, తుపానులు లేవన్నారు. ఎల్‌నినో వల్ల వర్షాలు రాకపోతే వరదలు ఎలా వస్తాయి? ఎలా ఒడిసి పట్టాలి? అని సీఎం విమర్శించారు. కేసీఆర్‌ది ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆర్థిక ఉగ్రవాదులని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఆర్థిక మూలాలను దోపిడీ, విధ్వంసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ముసుగులో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దోపిడీకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శల వర్షం కురిపించారు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న కోదండరామ్, ప్రొ.యాదగిరి వంటి వారిని దగ్గరకు రానివ్వలేదన్నారు.

**లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం**

కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దామని సీఎం సవాల్ విసిరారు. కాళేశ్వరంపై వారం కాదు మూడేళ్లు కేసీఆర్‌కే అప్పగిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ, కాంట్రాక్టర్లను తీసేసి మేజర్ కాంట్రాక్టర్‌గా కేసీఆర్‌కే అప్పగిస్తామన్నారు. హెడ్ కాంట్రాక్టర్‌గా ఎలా పునరుద్ధరిస్తారో కేసీఆర్ చేయాలన్నారు. కేసీఆర్ వాదనలో బలం ఉంటే ఏ తప్పు చేయకపోతే సభకు రావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు స్పీకర్‌ను రిక్వెస్ట్ చేసి సభ పెడతానన్నారు. వారు కోరుకునన్ని రోజులు శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

**సంయుక్త సమావేశాలు నిర్వహిస్తాం**

కేసీఆర్‌ను ప్రత్యేకంగా మండలికి కూడా అనుమతిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఒకేసారి సంయుక్త సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూలంకషంగా చర్చిద్దామన్నారు. నిపుణులు, అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిచి జాయింట్ సెషన్ నిర్వహిద్దామని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదన్నారు. తెలంగాణ ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదని సీఎం అన్నారు.

**నేరగాళ్లను శిక్షించలేకపోతున్నాం**

మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లమని సీఎం అన్నారు. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో అసహనంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. నేరగాళ్లను శిక్షించలేకపోతున్నామని ప్రస్తావించారు. ప్రాజెక్టును వినియోగంలోకి తేలేకపోతున్నామనే బాధ ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఉరి తీయాలని కోరుకుంటుంటే నిబంధనలు అడ్డు వస్తున్నాయన్నారు. తప్పిదాలను సరిదిద్దుకునేందుకే నిపుణుల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సరిదిద్దడం మరో పెద్ద తప్పుగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని వెల్లడించారు.

# రెవెన్యూ శాఖ ఏం పనిచేస్తోంది?

**హైదరాబాద్:** ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకోకుండా రెవెన్యూ శాఖ ఏం చేస్తోందని హైకోర్టు ప్రశ్నించింది. అధికారుల అలసత్వం కారణంగా పెరిగిపోతున్న పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. భూ సంబంధిత దరఖాస్తులను సకాలంలో పరిష్కరించకపోవడంతో ప్రజలు పెద్దఎత్తున హైకోర్టును ఆశ్రయించాల్సి వస్తోందని అభిప్రాయపడింది. అధికారులు తమ విధులను నిర్ణీత గడువులో నిర్వర్తిస్తే ఇటువంటి వ్యాజ్యాలు కోర్టుకు రావాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. రెవెన్యూ సేవలకు సంబంధించిన పౌరుల ఫిర్యాదుల పరిష్కారానికి అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) ఏంటని ప్రశ్నించింది. రోజూ న్యాయస్థానం ముందుకొస్తున్న పిటిషన్లలో దాదాపు ఒకే రకమైన ఫిర్యాదులు ఉంటున్నాయని వ్యాఖ్యానించింది. దరఖాస్తులు చేసినా ఫీల్డ్ సర్వేలు నిర్వహించకపోవడం, రెవెన్యూ రికార్డుల్లో పేర్ల మారి?పడిలో జాప్యం, రెవెన్యూ ఎంట్రీలను సరిదిద్దకపోవడం, పట్టాదారు పాస్ బుక్‌ల నుంచి సర్వే నంబర్లను తొలగించడం, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లు లేదా ఇతర కన్వేయన్స్‌ల తర్వాత పట్టాదారు పాస్ బుక్‌ల జారీలో జాప్యం లాంటి సమస్యలు ఉంటున్నాయని పేర్కొంది. ఎస్‌వోపీపై నాలుగు వారాల్లోగా సమగ్ర అఫిడవిట్‌ను దాఖలు చేయాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశిస్తూ తదుపరి విచారణను వచ్చే నెల 4కు వాయిదా వేసింది.

**మీ పని చేయడానికీ కోర్టు ఆదేశాలు...**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఊట్పల్లిలోని ఎకరం భూమిని రెవెన్యూ రికార్డుల్లో తన పేరిట నమోదు చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ హన్మాండ్లు హైకోర్టులో



పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. దరఖాస్తు పెండింగ్‌లోనే ఉందని, సంబంధిత అధికారులను నిర్ణయం తీసుకోవాలని ఆదేశించాలని కోరారు. రెవెన్యూ ఏజీపీ వాదిస్తూ.. దరఖాస్తులపై నిర్ణయాలు తీసుకుంటున్నా పోస్టల్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని పంపడంలో ఆలస్యం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రెవెన్యూ శాఖ పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అధికారుల అలసత్వం కారణంగా ప్రజలు కోర్టును ఆశ్రయించాల్సి వస్తుండటంతో, పరిపాలనావ్యవస్థ చేయాల్సిన పనులపై హైకోర్టు ఆదేశాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాజ్యాలతో కోర్టుపై అనవసర భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకునే అవకాశం ఉంటే అనవసరంగా కోర్టులను ఆశ్రయించే పరిస్థితి తగ్గుతుందన్నారు.

# రకింగ్ కొత్త వ్యాయమం

**హైదరాబాద్ :** ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఇటీవల ఫిట్‌నెస్ ప్రపంచంలో 'రకింగ్ ' అనే కొత్త వ్యాయామ విధానం ట్రెండ్ అవుతోంది. సైనికులు ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న ఈ పద్ధతి ఇప్పుడు సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి పాటించడం వల్ల సాధారణ వాకింగ్ కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. అసలేంటీ రకింగ్? దీనిని ఎలా చేయాలి?రకింగ్ అనేది వీపుపై బరువున్న బ్యాక్‌ప్యాక్ ధరించి నడిచే వ్యాయామం. ఇందులో శరీర సామర్థ్యానికి తగ్గట్టుగా బ్యాగ్‌లో బరువు పెట్టుకుని నిర్ణీత దూరం లేదా సమయం పాటు నడుస్తారు. ఇది కార్డియో వ్యాయామంతో పాటు కండరాలపై కూడా ప్రభావం చూపే ఫుల్ బాడీ వర్కౌట్‌గా పరిగణిస్తారు. సాధారణ వాకింగ్‌లో శరీర బరువును మాత్రమే మోస్తూ నడుస్తాం. కానీ రకింగ్‌లో అదనపు బరువును మోయాల్సి ఉండటంతో కాళ్లు, నడుము, వీపు, భుజాలు, పొత్తికడుపు కండరాలు మరింతగా పనిచేస్తాయి. దీనివల్ల శరీరం ఎక్కువ శక్తిని వినియోగించి ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుంది. అందుకే తక్కువ సమయంలోనే మంచి ఫిట్‌నెస్ ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.రకింగ్ వల్ల గుండె వేగం క్రమంగా పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీని వల్ల గుండె కండరాలు బలపడటంతో పాటు హృదయ సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ఊపిరితిత్తుల పనితీరు కూడా మెరుగుపడి శరీరంలో ఆక్సిజన్ సరఫరా సమర్థవంతంగా జరుగుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపికగా నిపుణులు సూచిస్తున్నారు. అదనపు



బరువును మోస్తూ నడవడం వల్ల సాధారణ వాకింగ్‌తో పోలిస్తే ఎక్కువ క్యాలరీలు ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుదల వేగవంతమై బరువు తగ్గే ప్రక్రియకు సహాయపడుతుంది. అదే సమయంలో కండరాల బలం కూడా పెరగడం దీని మరో ప్రత్యేకత.మొదటిసారి రకింగ్ చేసే వారు భారీ బరువుతో ప్రారంభించకూడదు. వైద్యులు, ఫిట్‌నెస్ నిపుణుల సూచన ప్రకారం శరీర బరువులో 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే బరువు ఉన్న బ్యాగ్‌తో ప్రారంభించడం మంచిది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తి 3 నుంచి 6 కిలోల బరువుతో మొదలు పెట్టవచ్చు. క్రమంగా శరీరం అలవాటు పడిన తర్వాత బరువును కొద్దికొద్దిగా పెంచుకోవచ్చు.రకింగ్ చేసే సమయంలో నాణ్యమైన బ్యాక్‌ప్యాక్‌ను ఉపయోగించాలి. బరువు రెండు భుజాలపై సమానంగా పడేలా బ్యాగ్‌ను సర్దుకోవాలి. నడుస్తున్నప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచి, సరైన భంగిమలో నడవడం అవసరం. మోకాళ్లు, నడుము లేదా వెన్నెముక సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యుల సలహా తీసుకున్న తర్వాతే రకింగ్ ప్రారంభించాలి.ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవాలనుకునే వారు, బరువు తగ్గాలనుకునే వారు, సాధారణ వాకింగ్‌ను మరింత సవాలుగా మార్చుకోవాలనుకునే వారికి రకింగ్ మంచి ఎంపిక. అయితే ప్రారంభంలో తక్కువ బరువుతో, తక్కువ దూరం నడిచి క్రమంగా వ్యాయామ తీవ్రతను పెంచుకుంటేనే పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## డిజిటల్ గవర్నెన్స్‌తో సమస్యకు చెక్




-మొదటిపేజీ తరువాయి
డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4,800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా ఇందులో 4,300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని గుర్తించిన సీఎం అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి**

డిజిటల్ గవర్నెన్స్‌తో సమస్యకు చెక్ పెట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలన్న సీఎం అందుకోసం వివిధ విభాగాల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిటలైజ్ చేయాలని సీఎం తెలిపారు. నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమీక్షలో ఎంపీ నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, శేషాద్రి, శాంతి కుమారి, సందీప్ కుమార్ సుల్తానియా, గౌరవ్ ఉప్పల్, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏఐ ప్రమాణాలకు దిక్సూచిగా తెలంగాణ




-మొదటిపేజీ తరువాయి
పెట్టుబడులను ఆహ్వా నించడంలో తెలంగాణ దూకుడుగా ఉన్నప్పటికీ, అది పర్యావరణానికి, స్థానిక ప్రజలకు మేలు చేసేలా ఉండాలని అన్నారు.

**కంపెనీలు ఉద్గారాలు తగ్గించాలి**

పరిశ్రమలు స్వచ్ఛమైన ఇంధనాన్ని వాడాలని, రీసైకిల్ చేసిన నీటిని మాత్రమే వినియోగించాలని భట్టి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ క్రెడిట్స్ గురించి చర్చిస్తున్న సమయంలో, తెలంగాణ 'పీపుల్స్ క్రెడిట్' అనే కొత్త భావన తెరపైకి తెచ్చిందన్నారు. ఏఐ పెట్టుబడులు కేవలం డేటా సెంటర్లకే పరిమితం కాకుండా, స్థానిక ఉపాధిని పెంపొందించడం, గ్రామీణ యువతకు నైపుణ్యాలను అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనివ్వాలని చెప్పారు. పెట్టుబడులు రావాలి, కానీ అవి స్వచ్ఛమైన ఇంధనంతో, పారదర్శకతతో, ప్రజల పట్ల గౌరవంతో రావాలని స్పష్టం చేశారు. కంపెనీలు ఉద్గారాలను తగ్గించడమే కాకుండా, స్థానిక మేధో సంపత్తిని మెరుగుపరిచే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

**సాగు నీటితో పోటీ వద్దు**

వ్యవసాయానికి, సామాన్యులకు దక్కాల్సిన నీటితో సాంకేతికత ఎప్పుడూ పోటీ పడకూడదని భట్టి విక్రమార్క నొక్కి చెప్పారు. నీటి వినియోగంలో అత్యంత బాధ్యతాయుతమైన విధానాలను అనుసరించే ఏఐ వ్యవస్థలకే తెలంగాణ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏఐ సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలని, భాషా అడ్డంకులను తొలగించి, మహబూబాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు ఉన్న గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. తెలంగాణ అంటే కేవలం డేటా సెంటర్ల కేంద్రం మాత్రమే కాదు. ఆ డేటా సెంటర్లు ఎలా నిర్మించాలో ప్రపంచానికి నేర్పే 'రోల్ మోడల్' అని తెలిపారు.

**తాడిచర్ల–2 గని కేటాయింపుపై భట్టి హర్షం**

సాక్షి, హైదరాబాద్: తాడిచర్ల--2 బొగ్గు గని కేటాయింపు నిర్ణయం పట్ల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డికి రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. తాడిచర్ల --2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని కోరుతూ మార్చి 7, 2024న అప్పటి కేంద్ర బొగ్గు, గనుల శాఖను తాను కోరినట్టు తెలిపారు. మంత్రి కిషన్‌రెడ్డికి కూడా తాను ఈ విషయమై విజ్ఞప్తి చేశానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు సాధించకుండా మూలనపడిన ఒడిశా నైనీ బొగ్గు బ్లాకు తమ ప్రత్యేక చొరవతో పూర్తి అనుమతులు సాధించామని, అక్కడకు వెళ్లి స్థానికులను ఒప్పించి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించామన్నారు. ఇప్పుడు తాడిచర్ల--2 బ్లాక్‌ను కూడా సాధించామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో దేశ ప్రధానిని కలిసి తాడిచర్ల బ్లాక్, ఇతర బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కోరినట్టు భట్టి గుర్తు చేశారు.

## ఎస్ఎస్‌బీకి 'సిటీ గన్'

-మొదటిపేజీ తరువాయి
ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో (ఏఆర్‌డీఈ) కలిసి యూ--51ను డిజైన్ చేసింది. ద్విపా సంస్థ సిద్దిపేట జిల్లాలో 13 ఎకరాల్లో విస్తరించి ఉన్న తన సొంత యూనిట్‌లో రెండేళ్ల నుంచి వీటిని తయారు చేస్తోంది. ఈ సంస్థ తయారు చేసిన ఆయుధాలు సైన్యం, కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు డిమాండింగ్ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి. ఇప్పటికే నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ), ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ), సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్)కు ఈ అసాల్ట్ రైఫిల్స్‌ను సరఫరా చేస్తుండగా, మరో వారంలో ఎస్ఎస్‌బీకి అందించనుంది. గ్యాస్ ఆపరేటెడ్, రొటేటింగ్ బోల్ట్ వ్యవస్థతో పనిచేసే అసాల్ట్ రైఫిల్ బరువు 4 కిలోల కంటే తక్కువే. అన్ని భౌగోళిక, వాతారణ పరిస్థితుల్లో సమర్థమంతంగా ఇది పని చేస్తుంది. కాగా, యూ--45 అసాల్ట్ రైఫిల్, ఏకే47తో సమానంగా పని చేసే యూ--39 రైఫిల్‌తోపాటు యూ--51 ఆధారిత ఆయుధీకరించిన యాంటీ డ్రోన్ వ్యవస్థనూ ఈ సంస్థ రూపొందించింది.

**ఉగ్రం యూ--51 ప్రత్యేకతలివీ..**

ఇది 7.62 శ 51 మి.మీ. క్యాలిబర్ కలిగిన అసాల్ట్ రైఫిల్
ఫైరింగ్ రేంజ్: 600 మీటర్లు, ఎఫెక్టివ్ రేంజ్: 500 మీటర్లు
సామర్థ్యం: నిమిషానికి కనిష్టంగా 600 రౌండ్లు
బరువు: 4 కేజీల కంటే తక్కువ పొడవు: 3.16 అడుగులు
మ్యాగజైన్ సామర్థ్యం: 20 రౌండ్లు ఆపరేషన్: గ్యాస్ ఆపరేటెడ్ రొటేటింగ్ బోల్ట్..
ఫైరింగ్ మోడ్స్: సేఫ్, సింగిల్, ఆటో భద్రత: అప్‌లైడ్ మెకానికల్ సేఫ్టీ


## సంపాదకీయం

# త్వరలో గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్

భారతీయులకు బంగారంపై ఉన్న మక్కువ, సెంటిమెంట్ ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. శుభకార్యం ఏదైనా, పండగ ఏదైనా సెంటిమెంట్‌గా కొనే పసిడి.. కాలక్రమేణా ఇళ్లలోని లాకర్లలోనో, బ్యాంకు బీరువాల్లోనో నిరుపయోగంగా ఉండిపోతుంది. దేశ ఆర్థిక చిత్రం పరంగా చూస్తే, ఈ నిర్ణయం అత్యంత కీలకం కానుంది. భారతదేశం ప్రతి ఏటా వందల టన్నుల బంగారాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం వల్ల భారీగా విదేశీ మారక ద్రవ్యం బయటకు వెళ్ళిపోతూ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ పై ఒత్తిడి పెరుగుతోంది. మన దేశ సరిహద్దుల్లోనే ఇళ్లల్లో ఉన్న 30,000 టన్నుల బంగారంలో కేవలం 5 నుండి 10 శాతం భాగాన్ని చలామణిలోకి తీసుకురాగలిగినా.. రాబోయే ఐదేళ్లలో బంగారం దిగుమతులపై భారం సగానికి పైగా తగ్గుతుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి విలువను మరింత బలోపేతం చేయడానికి ఎంతో దోహదపడుతుంది. అంతర్జాతీయ మార్కెట్ నివేదికల ప్రకారం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30,000 టన్నుల గృహ వినియోగ బంగారం నిద్రాణంగా ఉంది. అంతర్జాతీయంగా పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో.. ఈ భారీ సంపదను దేశ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన సరికొత్త ప్రణాళికను సిద్ధం చేస్తోంది. పెరిగిపోతున్న పసిడి ధరలు దేశ దిగుమతి బిల్లుపై , రూపాయి విలువపై తీవ్ర ప్రభావం చూపుతున్న సమయంలో, పాత గోల్డ్ మానిటైజేషన్ స్కేమ్ కు కీలక మార్పులు చేస్తూ కేంద్రం ఈ కొత్త సంస్కరణను తీసుకురాబోతోంది. ఈ పునరుద్ధరించిన కొత్త విధానాన్ని రాబోయే ఆగస్టు నాటికి దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. నిజానికి, గతంలో 2015లోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ గోల్డ్ మానిటైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నాటి నుండి ఇప్పటివరకు దశాబ్ద కాలంలో కేవలం 39 టన్నుల బంగారాన్ని మాత్రమే ప్రభుత్వం ఈ పథకం కింద సేకరించగలిగింది. కఠినమైన బ్యాంకింగ్ నిబంధనలు, బంగారాన్ని కరిగించడానికి కస్టమర్లకు ఉండే సెంటిమెంట్ అడ్డంకులు, ప్యూరిటీ వెరిఫికేషన్ సెంటర్ల కొరత , అవగాహన లోపం దీనికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అందుకే ఈసారి సాంప్రదాయ బ్యాంకులపైనే కాకుండా, ఏకంగా జువెలర్స్ నే నేరుగా రంగంలోకి దించాలని కేంద్రం డిసైడ్ అయింది. ఈ కొత్త పాలసీలోని అత్యంత కీలకమైన మార్పు ఏంటంటే.. ఇకపై సామాన్య ప్రజలు తమ వద్ద ఉన్న నిరుపయోగ బంగారాన్ని డిపాజిట్ చేయడానికి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. తాము క్రమం తప్పకుండా వెళ్లే, నమ్మకమైన స్థానిక జువెల వద్దకే నేరుగా వెళ్లవచ్చు. బంగారం వ్యాపారులే నేరుగా కస్టమర్ల నుంచి ఈ పసిడి డిపాజిట్లను సేకరించి, వాటిని ఒకచోట చేర్చే బాధ్యతను తీసుకుంటారు. తరతరాలుగా స్థానిక వ్యాపారులతో భారతీయ కుటుంబాలకు ఉండే సత్సంబంధాలను, నమ్మకాన్ని వాడుకోవడం ద్వారా ఈ స్కీమ్‌ను విజయవంతం చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. జువెలర్లను కలెక్షన్ అండ్ ప్యూరిటీ టెస్టింగ్ సెంటర్లు గా గుర్తించడం ద్వారా మౌలిక సదుపాయాల కొరతను అధిగమించవచ్చు. ఈ సరికొత్త వ్యూహం వల్ల అటు ప్రభుత్వానికి, ఇటు జువెలర్లకు , సామాన్య వినియోగదారులకు ముగ్గురికీ లాభం చేకూరనుంది . దేశీయంగానే పాత బంగారం రీసైక్లింగ్ ద్వారా అందుబాటులోకి రావడం వల్ల జువెలర్లకు విదేశాల నుంచి కొత్త బంగారాన్ని దిగుమతి చేసుకునే సోర్సింగ్ ఖర్చులు , ప్రీమియంలు భారీగా తగ్గుతాయి. ఫలితంగా దేశీయ మార్కెట్లో బంగారం కొరత తగ్గుతుంది. మరోవైపు, ఇళ్లలో లాకర్లకే పరిమితమై ఎలాంటి ఆదాయాన్ని ఇవ్వని బంగారానికి ప్రభుత్వం బాండ్ల రూపంలో వార్షిక వడ్డీ కల్పిస్తుంది కాబట్టి, సామాన్య ప్రజలకు ఇది ఒక అద్భుతమైన అదనపు ఆదాయ వనరుగా , సురక్షితమైన పెట్టుబడిగా మారుతుంది. డిపాజిట్ గడువు ముగిసిన తర్వాత అంతే బరువు గల స్వచ్ఛమైన బంగారాన్ని లేదా నాటి మార్కెట్ ధర ప్రకారం నగదును పొందే వెసులుబాటు కూడా ఉంటుంది. రాబోయే ఆగస్టులో ప్రారంభం కానున్న ఈ సరికొత్త గోల్డ్ మానిటైజేషన్ పాలసీ పాత లోపాలను అధిగమించి ఏ మేరకు సక్సెస్ అవుతుందనేది ఇప్పుడు వ్యాపార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. సాంప్రదాయకంగా గోల్డ్ లాకర్ సెంటిమెంట్ ను, ఆభరణాల రూపాన్ని మార్చడానికి ఇష్టపడని భారతీయ కుటుంబాలు.. ప్రభుత్వం కల్పిస్తున్న లీగల్ గ్యారెంటీని, జువెలర్ల ద్వారా లభించబోయే సులువైన డిపాజిట్ ప్రక్రియను ఏ మేరకు అందిపుచ్చుకుంటాయో వేచి చూడాలి. ఈ పథకం గనుక క్షేత్రస్థాయిలో విజయవంతమైతే.. భారత ఆర్థిక వ్యవస్థకు సరికొత్త 'పసిడి వెలుగులు' రావడం ఖాయమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఐశ్వర్యం నీడలో అప్పుల బతుకులు!

సంపద పోగుపడుతోంది, సామాన్యుల సంక్షేమం సన్నగిల్లుతోంది! వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం శాతాలు మొదలైన స్థూల ఆర్థిక సూచికలు భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యదాయకంగా, పురోగమన పథంలో ఉన్నదని మనకు విదితం చేస్తాయి. సగటు కుటుంబ బడ్జెట్‌ను పరిశీలించండి. స్థూల ఆర్థిక సూచికలు ఆవిష్కరిస్తున్న దృశ్యానికి భిన్నమైన వాస్తవ చిత్రం మనకు కనపడుతుంది. స్పష్టంగా చెప్పాలంటే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఏమంత శ్రేయోదాయకంగా లేదు. సంపద సృష్టికర్తలైన అత్యధిక ప్రజలకు నిజమైన సంక్షేమం లభించడం లేదు. గత పన్నెండు సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ సృష్టిస్తున్న సంపద, వ్యక్తిగత కొనుగోలు శక్తి-- ఒక వ్యక్తి తన ఆదాయంతో సమకూర్చుకోగల సరుకులు, సేవలు-- మధ్య అతి ముఖ్యమైన లంకె తెగిపోయింది. అనేక వృత్తులు, ఉద్యోగాలలో వాస్తవ వేతనాలు (ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేసినవి) పెరగలేదు. అసంఖ్యాక శ్రామిక కుటుంబాలు తమ జీవన వ్యయాలకు రుణాలు తీసుకోవల్సిన అగత్యంలో ఉన్నాయి. ఇదొక నిష్ఠుర నిజం. క్రెడిట్ కార్డు రుణాలపై ఆధారపడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అంతకంటే ముఖ్యంగా పదే పదే ఆ రుణాలు తీసుకోవడమూ పెరుగుతోంది. బంగారు ఆభరణాలు మొదలైన స్త్రీ ధనాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడమూ విరివిగా జరుగుతోంది. స్తంభించిన వేతనాలు, పెరుగుతున్న వినియోగ వ్యయాలకు మధ్య అంతరాన్ని పూడ్చుకునేందుకు రుణాలు చేయడం తప్పనిసరి అయిపోయింది. వర్తమాన జీవన వాస్తవమిది. మన సమాజంలో ఇప్పుడు వేతన--రుణ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉన్నది ఆ కఠోర వాస్తవం స్పష్టం చేస్తోంది. వేతనాలు వస్తున్నాయి. అవి సరిపోవడం లేదు. అప్పులు చేయడం అనివార్యమవుతోంది. విశేషమేమిటంటే అవి సులభంగా లభిస్తున్నాయి. వాటిని తీర్చడమే సమస్యవుతోంది. వేతన ఆదాయం జీవన వ్యయాలకు సరిపోకపోవడమే అందుకు కారణం. తత్ఫలితంగా శ్రామిక శ్రేణులు అపాయకరమైన ఆర్థిక దుస్థితిలోకి జారిపోతున్నాయి. భారతీయ కార్మికుల ఆర్థిక ఇక్కట్లకు ధరల పెరుగుదలను కారణంగా చూపడం సమంజసం కాదు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు సరఫరాలకు అంతరాయం కలగడంతో ధరలు పెరిగిన మాట నిజమే. అయితే మనుగడకు రుణాలు తీసుకోవల్సిన అగత్య మేర్పడడానికి కారణం అది మాత్రమే కాదు. జాతి సంపద సృష్టి అవుతున్న, పంపిణీ జరుగుతున్న తీరు తెన్నులే ఆ అసంగత పరిస్థితికి కారణాలని చెప్పి తీరాలి. ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా పురోగమిస్తోంది. స్టాక్ మార్కెట్ సూచీలు సదా ఊర్ధ్వ దిశలో ఉంటున్నాయి. అయితే పెరుగుతున్న జాతి సంపద, దానిని సృష్టించడంలో కీలకపాత్ర వహిస్తున్న శ్రామిక శ్రేణులకు సక్రమంగా, న్యాయబద్ధంగా పంపిణీ అవుతుందా? లేదు అనేదే కచ్చితమైన సమాధానం. వేతన అంతరాలు సుదీర్ఘకాలం కొనసాగితే దాని ప్రభావం స్థూల ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందనే వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. వేతనాలు బెత్తెడుగా ఉండిపోవడం, వ్యయాలు బారెడు కావడం వల్లే భారతీయ కుటుంబాల నికర పొదుపు మొత్తాలు రికార్డు స్థాయిలో తగ్గిపోతున్నాయి. స్థూల జాతీయ వినియోగ ఆదాయం (జీఎన్‌డీఐ)లో 7 నుంచి 8శాతంగా ఉండే ఈ పొదుపు మొత్తాలు 2022--23 ఆర్థిక సంవత్సరంలో 5.2శాతానికి తగ్గిపోయాయి. అయితే స్థిర, చరాస్తులు తాకట్టు పెట్టి తీసుకునే రుణాలు 2014లో 3శాతం నుంచి 2023లో 5.7శాతానికి పెరిగాయి. ఫలితంగా చెల్లించవలసిన అప్పుల మొత్తాలు కూడా గణనీయంగా పెరిగిపోయాయి. కోవిడ్ ఉపద్రవంలో కుదేలయిన దేశ ఆర్థిక వ్యవస్థ ఆ తరువాత బాగా కోలుకున్నదనడంలో సందేహం లేదు. అయితే ఈ ఆర్థిక పునరుద్ధరణ వేతనాల నైష్పత్తిక పెరుగుదల వల్ల కాకుండా కార్పొరేట్ లాభాల పెరుగుదల వల్లే అన్నది ఒక చేదు సత్యం. 2014--25 సంవత్సరాల మధ్య అనియత కార్మికుల వాస్తవ వేతనాల వార్షిక పెరుగుదల



రేటు 1.5శాతం కంటే తక్కువగా ఉన్నది. ఈ వేతన అణచివేతకు తోడు పట్టణ ప్రాంతాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడడంతో శ్రామిక శ్రేణుల జీవన పరిస్థితులు మరింత అధ్వానమయ్యాయి. పైగా 2018--19 సంవత్సరం నుంచి తిరోగమన వలసలు (ఉద్యోగాలు హరించుకుపోవడం, ఉపాధి అవకాశాలు మృగ్యమవడంతో పట్టణాలు, నగరాలకు వలసలు వచ్చినవారు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోవడం) పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే వ్యవసాయేతర రంగాల నుంచి వ్యవసాయరంగ ఉపాధులకు లక్షలాది శ్రామికులు తిరిగి వెళ్ళిపోతున్నారు. వేతనాల పెరుగుదలకు ప్రత్యామ్నాయంగా రుణలబ్ధి అవకాశాలు ఇతోధికంగా పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి అదెంతవరకు ఉపకరిస్తుంది? సమాధానం స్పష్టమే. వేతనాలు పెరగకపోయినా రుణలబ్ధి అవకాశాలు ఇతోధికమవడంతో వినియోగదారు రుణాల స్వభావం మౌలికంగా మారిపోయింది. కుటుంబ రుణాలు ఇతోధికంగా పెరిగిపోవడం కంటే శ్రామిక ప్రజలు తమ జీవన వ్యయాల కోసం గణనీయంగా ఆ రుణాలపై ఆధారపడుతున్న పరిస్థితే బాగా కలవరపరుస్తోంది. ఇది దేశానికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ అత్యవసర రుణాలు దేశ ప్రగతికి ఆటంకమవుతాయని పలువురు హెచ్చరిస్తున్నారు. సంప్రదాయంగా భారతీయ కుటుంబాలు తమకు డబ్బు అవసరమయినప్పుడు గృహాలు, పొలాలు, బంగారం మొదలైన వాటిని తనఖా పెట్టడం పరిపాటి. దీనివల్ల వారి తక్షణావసరాలు తీరడంతో పాటు స్థిర, చరాస్తుల రూపంలో భద్ర భవిష్యత్తును సమకూర్చుకునేందుకు కూడా దోహదం జరిగేది. మనుగడ కోసమే రుణాలు తీసుకోవలసిరావడం పరిస్థితులను సంక్లిష్టం చేస్తోంది. సురక్షితం కాని వ్యక్తిగత రుణాలు, వినియోగదారు రుణాల వార్షిక పెరుగుదల రేట్లు ఇటీవలి సంవత్సరాలలో 22 నుంచి 25శాతానికి పెరిగాయని ఆర్థిక సుస్థిరతపై ఆర్బీఐ (భారతీయ రిజర్వ్ బ్యాంక్) నివేదికలు వెల్లడించాయి. క్రెడిట్ కార్డులపై రుణాలు తీసుకోవడం, ఆభరణాలు మొదలైనవి తాకట్టు పెట్టి అప్పులు చేయడమనేది బాగా పెరిగిపోయింది. అయితే ఈ రుణాలు తిరిగి చెల్లించడం అంత చురుగ్గా జరగడం లేదు. ఫలితంగా వెండి, బంగారు ఆభరణాలకు సంబంధించి, చెల్లించని రుణాల మొత్తం రూ. 3.38 లక్షల కోట్లకు పెరిగిందని ఆర్బీఐ నివేదికలు వెల్లడించాయి. ఏటా ఈ రుణ బాకీల మొత్తం భారీ స్థాయిలో పెరుగుతూనే ఉన్నది. శ్రామిక కుటుంబాలు అధిక వడ్డీలతో సమకూర్చుకుంటున్న స్వల్పకాలిక రుణాలను తమ తక్షణావసరాలకు వినియోగించుకుంటున్నాయి. ఈ రుణాలను అవి తమ భావి ఆర్థిక స్తోమత భరోసాతోనే తీసుకుంటున్నాయనేది గమనార్హం. రేపో, మాపో లేదా ఆ తరువాతో తప్పకుండా అప్పు తీర్చగలమనే విశ్వాసంతోనే శ్రామిక కుటుంబాలు ఇలా రుణగ్రస్తమవుతున్నాయి. ఇదొక అవివేక వ్యవహారం. ఎందుకని? ఈ తరహా రుణాలు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను నిర్లక్ష్యం చేయడమే, సందేహం లేదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే శ్రామిక కుటుంబాల శ్రేయస్సుకు ఈ రుణాలు తోడ్పడవు. అప్పు చేసి పప్పు కూడు లాంటి ఈ రుణాలు, ఆదాయం పెరుగుదలతో సమకూరే ఆర్థిక భద్రతను ఇవ్వలేవు. ఒక స్థిరమైన సామాజిక భద్రతా వలయాన్ని సమకూర్చవు. ఇటువంటి సులభ రుణాల వల్ల శ్రామిక కుటుంబాల ఆర్థిక నష్టాలు రెట్టింపు అవుతాయి. ఈ కఠోర సత్యంతో పాటు వాస్తవ వ్యవసాయ వేతనాల వార్షిక పెరుగుదల 1శాతం కంటే తక్కువగా ఉందనే యథార్థాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సి ఉన్నది. ఈ వాస్తవాలు స్పష్టం చేస్తున్నదేమిటి? దేశ ఆర్థిక వ్యవస్థ ఒక తీవ్ర సంక్షోభం ముంగిట ఉందనే కాదూ? దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పథంలో ఉన్నదని స్థూల ఆర్థిక సూచికలు స్పష్టం చేస్తున్నాయి. నిజమే. అయితే ఆ వృద్ధి సమరీతిలో లేదు. ఈ అసమాన వృద్ధి నుంచి సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి మనం పురోగమించాలి. ఇది జరగాలంటే సరఫరా సంబంధిత ప్రోత్సాహకాల (కార్పొరేట్ పన్ను కోతలు, మూలధన రాయితీలు వగైరా)కు స్వస్తి చెప్పాలి. వాటికి బదులుగా శ్రామిక శ్రేణులకు శ్రేయస్సును సమకూర్చే విధానాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇది తప్పనిసరి. కార్పొరేట్ సంస్థలకు సమకూర్చిన లబ్ధి పారిశ్రామిక ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంపొందించిందే కానీ, శ్రామిక శ్రేణుల వేతనాలలో వాస్తవ పెరుగుదలకు దోహదం చేయలేదు. తప్పనిసరి వినియోగ వస్తువులు, నిత్యావసర సేవలపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను హేతుబద్ధీకరించాలి. ప్రాథమిక మానవ అవసరాలను తీర్చే ఆ సరుకులు, సేవలు శ్రామిక కుటుంబాలతో సహా సమస్త అల్పాదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి. శ్రామిక శ్రేణులపై పన్నుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రగతిశీల ప్రత్యక్ష పన్నులపై మరింతగా ఆధారపడేందుకు ప్రభుత్వం సుముఖత, సంసిద్ధత చూపాలి. ఇందులో భాగంగా శ్రమ--సాంద్ర సూక్ష్మ, చిన్న తరహా, మధ్యతరహా పరిశ్రమలను పునశ్శక్తిమంతం చేయాలి. భారీ ఉపాధి అవకాశాలు కల్పించే ఈ ఎమ్ఎస్ఎమ్ఈ రంగాన్ని పూర్తిస్థాయిలో పునరుజ్జీవింప చేసినప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ సకల జనులకు శ్రేయోదాయకంగా పురోగమిస్తుంది. విస్మరించకూడని, తక్షణమే చేపట్టవలసిన మరో చర్య జాతీయ కనీస వేతనం పెంపుదల. ఇది లక్షలాది కార్మికులకు ఆర్థిక భద్రతను సమకూర్చుతుంది. ఉత్పాదకత పెరిగి ఆర్థిక వ్యవస్థ పురోగతి వేగవంతమవుతుంది. ఆరోగ్య భద్రత, విద్యారంగా లకు బడ్జెట్ కేటాయింపులను విధిగా పెంచి తీరాలి. విద్యా వైద్యరంగాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక నష్టాలు చవిచూస్తున్నాయి. ఆ నష్టాలను భరించడం తమకు మోయలేని భారమని అనేక రాష్ట్రాల పాలకులు సణుగుతున్నారు. కనుక కేంద్ర ప్రభుత్వమే ఆ నష్టాలను భరించేందుకు ముందుకు రావాలి. ఇది జరిగితే ఆరోగ్య భద్రత, పిల్లల విద్యా సదుపాయాల విషయంలో కుటుంబాలకు ఆర్థికభారం తగ్గుతుంది. తమ ఆదాయాన్ని ఇష్టానుసారం వ్యయం చేయగల వెసులుబాటు వాటికి లభిస్తుంది. ఇటువంటి మార్పుతో మనుగడ కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నుంచి శ్రామిక కుటుంబాలు బయటపడతాయి.

# సియా మహానటి.. స్నాప్ చాట్‌లో దొరికిపోయిన చేతన్

**జైపూర్ :** ఆమె అమాయకురాలు కాదు. మహానటి.. కుటుంబ సభ్యుల ముందు నటించింది. కేతన్ అగర్వాల్ ముందు నటించింది. అతడు దగ్గరనుంచి కోటి రూపాయలు డబ్బు తీసుకుంది. కేతన్ అగర్వాల్ తల్లిదండ్రుల ముందు కూడా నటించింది. అతడిని రెండుసార్లు కోటకు తీసుకెళ్లింది. రెండుసార్లు కూడా అతడిని చంపే ప్రయత్నం విఫలమైంది. మూడోసారి బాలిదాకా వెళ్లాలి అనుకుంది. కానీ ఆ ప్లాన్ ప్లాఫ్ అయింది. చివరికి తన నటన కౌశలాన్ని ప్రదర్శించి కాబోయే వాడిని కోటకు తీసుకెళ్లింది. తన ప్రేమికుడితో లేపేసింది. మూడో కంటికి తెలియకుండా చంపేశాం కాబట్టి ఇబ్బంది లేదు.. దొరికిపోయే అవకాశం లేదు అనుకుంది సియా. కానీ చేసిన ఘోరం.. ఎప్పటికీ దాగదు. ఒక చిన్న ఆధారం సియాను పట్టించింది. ఆమె ప్రియుడిని దొరికేలా చేసింది. ఆ తర్వాత ఈ కేసును ప్రత్యేక పోలీసుల బృందం దర్యాప్తు చేయడం మొదలుపెట్టింది. ఈ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సియా కేతన్ నుంచి కోటి రూపాయలు వసూలు చేయడం.. వాటిని తన ప్రియుడు చేతన్ కు ఇవ్వడం.. చేతన్ కూడా కేతన్ అగర్వాల్ ను చంపే క్రమంలో తన ఫోన్ వాడకపోవడం.. తన కారును పక్కనపెట్టి వేరే వ్యక్తి బైక్ ఉపయోగించడం.. తన దగ్గర పనిచేస్తున్న వ్యక్తి ఫోన్ వాడటం వంటివి చేశాడు. దీంతో ఈ కేసులో బలమైన ఆధారాలు పోలీసులకు లభించాయి. దీనికి తోడు సియా వాడిన స్పై ఫోన్.. కోడింగ్ లాంగ్వేజ్ వంటివి పోలీసులకు అనుమానం కలిగించాయి. ఆ తర్వాత వాటిని డీకోడ్ చేస్తుంటే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటిదాకా స్పై ఫోన్.. ఇతర ఆధారాలు మాత్రమే పోలీసులు సేకరించగలిగారు. తాజాగా సియా స్నాప్ చాట్ లో జరిపిన ఓ సంభాషణ ఆమెను అడ్డంగా దొరికేలా చేసింది. స్నాప్ చాట్ లో సియా తన స్నేహితురాలికి వివాహ ఆహ్వానాన్ని పంపించింది. గెస్టులకు ఇచ్చే ఇంటర్ టికెట్ బుక్ చేసేందుకు ఆధార్ కార్డు పంపాలని ఆమెను కోరింది.. అయితే ఇక్కడ అసలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎందుకంటే ఈ పెళ్లి జరగదని సియాకు తెలుసు. అదే విషయాన్ని స్నాప్ చాట్ లో ఆమె పేర్కొంది.. అంతేకాదు ఎలాగైనా సరే కేతన్ అడ్డు తొలగించుకోవాలని.. అతని శాశ్వతంగా వదిలించుకోవాలని సియా భావించింది. అందువల్లే స్నాప్ చాట్ లో ఈ పని చేసింది. వాస్తవానికి కేతన్ అంటే సియాకు ఇష్టం లేకపోయినప్పటికీ.. కుటుంబ సభ్యులు తీసుకురావడంతో ఆమె ఈ పని చేసినట్టు తెలుస్తోంది.. ఇప్పటికే సియా, చేతన్ ఫోన్ కాల్స్ ను పోలీసులు లోతుగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న సియా, చేతన్.. ఇప్పటికే అనేక విషయాలను చెప్పారు. ఇంకా ఈ కేసులో మరిన్ని నిజాలను రాబట్టడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

**కేతన్ తాత మృతి**

నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలి అనుకున్నాడు. పెళ్లి కోసం భారీగా ఏర్పాట్లు చేసుకున్నాడు. దానికోసం భారీగా ఖర్చు పెట్టాడు. ఏకంగా 17 కోట్లు పెట్టి రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ ప్రాంతంలో ఒక అత్యంత విలాసవంతమైన హోటల్ బుక్ చేసుకున్నాడు. తన పెళ్లికి వచ్చే అతిథులను తీసుకురావడానికి హెలికాప్టర్లను బాడుగకు మాట్లాడుకున్నాడు.. అప్పట్లో ఎంగేజ్మెంట్ కూడా చాలా గట్టిగా చేసుకున్నాడు. బిజినెస్ సర్కిల్స్ మొత్తం తన గురించి మాట్లాడుకునేలాగా చేశాడు. చిన్న వయసులోనే స్థిరాస్తి వ్యాపారం లోకి వచ్చి భారీగా సంపాదించాడు. తన జీవితంలోకి వచ్చే అమ్మాయి గురించి గొప్ప గొప్ప కలలు కన్నాడు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఆ తర్వాత అతడి జీవితం మరో విధంగా మారింది. విధి పగబట్టింది. కాబోయే భార్య అతడిని చంపేసింది. పైగా ఆమెకు మరొక వ్యక్తితో సంబంధం ఉంది. తన ప్రేమికుడితో కలిసి తనకు కాబోయే భార్య తనను చంపేస్తుందని అతడు ఊహించలేదు. రెండుసార్లు తనను చంపే ప్రయత్నం విఫలమైందని అతడు చనిపోయిన తర్వాత తెలుసుకున్నాడు. అయినప్పటికీ జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. ఇదంతా కూడా ఇటీవల కాలంలో మనం చూస్తున్న.. చదువుతున్న కేతన్ అనే స్థిరాస్తి వ్యాపారికి సంబంధించిన దీనగాథ. అతడు పోయిన బాధ నుంచి ఇంకా కుటుంబం తేరుకోలేదు. ఆ కేసు ఇంకా విచారణ దశలో ఉంది. రకరకాల మలుపులు తిరుగుతోంది. అతడు చనిపోయిన విషాదం గుండెను మెలి తిప్పుతుండగానే.. కేతన్ కుటుంబంలో మరో విషాదం చోటు చేసుకుంది. కేతన్ తాత దేవిచంద్ అగర్వాల్ అనారోగ్యంతో కన్నుమూశారు. కేతన్ చనిపోయిన దగ్గరనుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి దారుణంగా మారిపోయింది. శనివారం రాత్రి అతనికి గుండెపోటు రావడంతో చనిపోయారు.. దీంతో కేతన్ కుటుంబం మరింత విషాదంలో కూరుకుపోయింది. కొడుకు మరణం.. తండ్రి మరణం.. ఇవన్నీ కూడా కేతన్ అగర్వాల్ తండ్రికి నరకం చూపిస్తున్నాయి. ఆయన విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది.

# కల్వకుర్తి నుండి వెల్జాల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

## కల్వకుర్తి డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి అని సమయానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నం అని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని కోరడం తో వెంటనే స్పందించి కల్వకుర్తి డిపో మేనేజర్ శాలిని తో ఫోన్లో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలి అని సూచించడం జరిగింది.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి లెటర్ నీ డిపో మేనేజర్ కి అందజేసిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

**పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని, దీనిపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గంపా వెంకటేష్ గుప్తా,స్థానిక నాయకులు మరియు బీఎల్ఏ లతో బి ఎల్ ఎ కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల జాబితా ప్రక్షాళనకు చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామాలు మారిన వారి వివరాలను



సరిచూడడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తమ ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం అందించి, తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఈ క్రమంలో అయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కల్వకుర్తి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వస్తున్న సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి,గంపా శ్రీనివాస్ గుప్తా, సిద్దిగారి వెంకటేష్, రాములు నాయక్,ఎర్రోళ్ల జంగయ్య,మాధారం మహేష్,గుడెపు మహేష్,సురేష్, బీఎల్‌వోలు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య సేవలు





**ప్రారంభమైన ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు**
**మొదటి రోజు 29 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మొదటిరోజు 29 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేయడం జరిగింది.నాలుగు రోజుల వ్యవధిలో.3,200 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 1820 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 1,178 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, 112 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు,ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైద్య బృందంతో సమావేశమై శిబిరం నిర్వహణ,మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీలపై సమీక్ష నిర్వహించి,కంటి శుక్లాల శస్త్రచికిత్సల ఏర్పాట్లను పరిశీలించారు,ప్రజలకు అందుతున్న ఉచిత వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు,పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు,

**అనంతరం మాట్లాడుతూ,**

నుంచి కంటి శుక్లాల ఉచిత శస్త్రచికిత్సలు ప్రారంభించడం ద్వారా పేద ప్రజలకు ఖరీదైన సర్జరీల పక్రియను ఉచితంగా మన కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందించాలనే సంకల్పంతో ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని అందుబాటులోకి తెచ్చామని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో ఐక్యత ఆరోగ్య భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు,ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో ఇంకా పెద్ద ఎత్తున గ్రామాల్లో ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు, నాల్గవ రోజు దాదాపు 1000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగ 630 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ 382 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ 30 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికఈనెల 10వ తారీఖు తో ముగియనున్న కంటి పరీక్షలు,12వ తారీఖు వరకు కంటి ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు,శిబిరాన్ని సంధించిన పలువురు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అభినందించారు,గ్రామీణ నిరుపేదలకు ప్రముఖ వైద్యుల సేవలను ఉచితంగా అందించడం గొప్ప సేవ అని కొనియాడారు,కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాలు, ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా వేలాది కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతోందని పేర్కొన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని కోరుతూ,ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్‌లు అనిత మల్లేష్,విరేష్, దాస్ నాయక్,కళ్యాణ్ నాయక్,

**ఉపసర్పంచ్‌లు రమేష్ యాదవ్,**

మాజీ సర్పంచ్ లు బాల్ రాజ్,నరేందర్ గౌడ్, శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ లు హట్య నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, యాదయ్య, విజయ్ కుమార్,శ్రీపతి,శేఖర్, బాస్కర్, సాయి కిరణ్ మరియు శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ జూనియర్ లైన్ మెన్ ఈరన్న ప్రాణాలను కాపాడాలి

**విద్యుత్ డిఈ కి వినతి పత్రం సమర్పణ**

**ఎమ్మిగనూరు :** మ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న విద్యుత్ శాఖ లో జూనియర్ లైన్ మెన్ గా గత 7 యేళ్ళు గా పని చేస్తు విధుల్లో భాగంగా జులై 6 వ తేదీన పరమాన్ దొడ్డి గ్రామం లో ఒ రైతు వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఈరన్న ను బ్రతికించడానికి కృషి చేయాలని పరమాన్ దొడ్డి గ్రామస్థులు తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కోరారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డిఈ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బనవాసి బసిరెడ్డి, పరమాన్ దొడ్డి గ్రామస్థులు గొల్ల రంగన్న మాటలాడుతు ఈరన్న తీవ్రంగా రక్త గాయలు తో ఎమ్మిగనూరు, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఇక్కడ వైద్యం చేయడానికి అవకాశం లేదని చెప్పడంతో వైద్యులు సలహా మేరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకేల్లాం.అక్కడ వైద్యం చేయడానికి 30నుండి 40 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు.

## టిఎల్ఎఫ్ 19వ ఆవిర్భావ వేడుకలు



**ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపకుల కు భవిష్య నిధి ఏర్పాటు చేయాలి**
**రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య**

అగ్నిధారన్యూస్ గోదావరిఖని జూలై 7

మంగళవారం రోజున విస్డం అకాడమీలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ముందుగా కేక్ కట్ చేసి అధ్యాపకులకు ఉపాధ్యాయులకు రాష్ట్ర నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయ అధ్యాపకులు చురుకుగా పాల్గొన్నారని వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని,ఉపాధ్యాయ అధ్యాపక లకు సమస్య వచ్చిందంటే అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించడంలో టిఎల్ఎఫ్ ముఖ్యపాత్ర పోషిస్తుందని, సమస్య ఎక్కడ ఉంటే టిఎల్ఎఫ్ అక్కడ ఉండి పరిష్కరించడంలో ముందుంటుందని తెలిపారు అందరూ కలిసికట్టుగా ఉంటేనే సంఘం బలోపేతం అవుతుందని మన సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి ముందుకు రావాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల వ్యవధిలో నోటిఫికేషన్ వేయకుండా గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్లను చూపించుకుంటూ అవి మీమే వేసామని పబ్బం గడుపుతున్నారని, ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపకులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డులను ఇవ్వాలని నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టి ఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు పెద్దిరాజు సత్యనారాయణ రాజు, ఆవుల రాజేష్ యాదవ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్తోజు సదానంద చారి, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని రాజు, నగర్ అధ్యక్షులు విలసాగరం మధుకర్, నగర ఉపాధ్యక్షులు వెంకటరమణ, సెక్రెటరీ రామ్, లక్ష్మణ్,జిల్లా నాయకులు సురేష్, సత్యం, కుమార్, మహేందర్ రవీందర్ మరియు ప్రైవేట్ అధ్యాపకులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలు పాడి పంటలతో చల్లగా ఉండాలి



**ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ ప్రారంభ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గణపతి పూజ, అంకురారోహణం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం ప్రారంభ దశలోనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 1 లక్షల విరాళాన్ని అందించి నిర్మాణ అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించారని గుర్తుచేశారు. ఆయన చేసిన సహాయానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో, నర్సంపల్లి సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం, వీరెడ్డి వెంకట్ రెడ్డి, వాస కృష్ణయ్య,అనంత రెడ్డి, కృష్ణయ్య, పవన్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో సర్వే లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలి.

**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పై అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులందరినీ జాబితాలో చేర్చాలని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ సూచించారు.నా ఓటు-నా హక్కు అంటూ ఎస్ఐఆర్‌లో పాల్గొనాలని మంగళవారం ఒక ప్రకటనలో ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఖచ్చితమైన ఓటరు జాబితా లేకుంటే ప్రజాస్వామ్యం బలపడదని వ్యాఖ్యనిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రతి ఇంటికీ చేరి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని, ఎవరూ మిగిలిపోవద్దని అధికారులను కోరారు. ఓటర్లకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు తీరుస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని, బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు విలువైనదేని ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరమని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం మనందరి బాధ్యత అని తెలిపారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన ఆహారం అందించాలి

**కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డిఈఓ రమేష్ కుమార్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ కుమార్ కల్వకుర్తిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేస్తూ విద్యార్థినుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారం అందించాలన్నారు. వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని ఆదేశించారు.అనంతరం పాఠశాల నిర్వహణ, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాస్టల్ నిర్వహణపై ఆరా తీశారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారిని రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల అధ్యక్షుని సన్మానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నూతన మండలాల అధ్యక్షుల ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తలకొండపల్లి మండల అధ్యక్షునిగా మండలంలోని లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా హైదరాబాదులోనీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డినీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అనంతరం అభినందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు. అందరిని కలుపుకొని పార్టీ బలోపేతనికి కష్టపడి పని చేస్తానని చెప్పారు. భవిష్యత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు శక్తివంచనలేకుండా పనేచేస్తానని అన్నారు.ఈ అవకాశం



కల్పించిన ఎంపీ మల్లు రవి , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తది తరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి

**ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలోని 51వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్లపల్లి వంశీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే కొత్త ఓటరు నమోదు, ఓటరు జాబితాలో పేరు చేర్పు, వివరాల సవరణ, చిరునామా మార్పు తదితర



అంశాలపై అవగాహన కల్పిస్తూ దరఖాస్తు పత్రాలను పంపిణీ చేశారు.అనంతరం మావిళ్లపల్లి వంశీ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది. ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి. యువత ఓటు హక్కు వినియోగంపై చైతన్యంతో ముందుకు రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో , బి ఎల్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, బి ఎల్ ఎ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

## రామగుండం మేయర్ వివిధ డివిజన్లో సందర్శన

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని జులై 7**




అందమైన నగరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఉదయ్ నగర్ పవర్ హౌజ్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కంకణాల మౌనిక తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చే క్రమంలో గత ఐదు నెలలుగా డ్రైనేజ్ లలో పూడిక తీత కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని అన్నారు . నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రక్క కాలువలలో పూడిక తీత కార్యక్రమం చేపడుతుంటే మరో ప్రక్క అదే కాలువల్లో చెత్త వేస్తుండడంతో యధావిధిగా తయారవుతున్నదని అన్నారు . చెత్త వేయవద్దని ఇన్నాళ్ళు అవగాహన కల్పించామని ఇక జరిమానాలు విధించక తప్పదని అన్నారు. కేవలం రూ 50/- చెల్లిస్తే నెల రోజుల పాటు ఇంటి ముందుకే వచ్చి చెత్త తీసుకెళ్ళే అవకాశం ఉండగా రోడ్లపై , నాలాల్లో వేయడం సరికాదని అన్నారు స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని. గత కొన్ని సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోక పోవడంతో బొందల గడ్డ గా మారిన నగరాన్ని నవ నిర్మాణం చేస్తూ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ కు సహకరించాలని అన్నారు. గంగా నగర ఫ్లై ఓవర్ ప్రక్కన సర్వీస్ రోడ్డు వెంబడి వెలసిన అక్రమ కట్టడాలతో రహదారి ఇరుకుగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాటిని తొలగించడం జరిగిందని అన్నారు. రోడ్డు కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు కూడా తొలగించడం జరిగిందని,రోడ్డు మీద ఉన్న విద్యుత్ స్తంభాలు కూడా వెనక్కి తరలించవల్సిందిగా ఎన్ పి డి సి ఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, పదేళ్లుగా పట్టించుకోని నాలాలో యంత్రాల సహాయంతో పూడిక తొలగించి శుభ్రం చేయడం జరిగిందని అన్నారు. . ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డి .ఇ .ఇ శ్రీకాంత్ , ఎ ఇ తేజస్విని , టి పి ఎస్ నవీన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , జూనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ సోమేష్ , వాటర్ సప్లయ్ సూపర్వైజర్ శశి కుమార్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన ఓపెన్ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి

**మేయర్ మహంకాళి స్వామికి కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ కృతజ్ఞతలు**

**అగ్నిధార న్యూస్, ( రామగుండం):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ పీకే రామయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో నిలిచిపోయిన ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తామని మేయర్ మహంకాళి స్వామి హామీ ఇచ్చినట్లు 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ తెలిపారు.మంగళవారం మేయర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గతంలో రూ.25 లక్షల వ్యయంతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ, బడ్జెట్ కొరత కారణంగా కాంట్రాక్టర్ పనులను మధ్యలో నిలిపివేశారని చెప్పారు. దీంతో మిగిలిన డ్రైనేజీ నిర్మాణం పూర్తికాక స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని మేయర్ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే పనులు పునఃప్రారంభించి డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన రామగుండం మేయర్ మహంకాళి స్వామికి 1వ డివిజన్ ప్రజల తరఫున కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకుర్తిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పర్షపాకుల శేఖర్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ ముఖ్య నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ప్రజా సేవలో అగ్రగామి. అలుపెరగని పోరాట యోధుడు**

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పర్షపాకుల శేఖర్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, దళిత, వెనుకబడిన, అణగారిన వర్గాల హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, వికలాంగుల హక్కుల కోసం 'వికలాంగుల హక్కుల పోరాట సమితి' ద్వారా వారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతరం శ్రమిస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలిచిన అన్న మంద కృష్ణ మాదిగ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

**సేవా కార్యక్రమాల నిర్వహణ**

మంద కృష్ణ మాదిగ పుట్టినరోజును పురస్కరించుకుని కల్వకుర్తిలో పలు సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు పండ్లు, అన్నదానం పంపిణీ చేశారు. అన్న ఆశయ సాధన కోసం, ఎస్సీ వర్గీకరణ పూర్తిస్థాయిలో అమలు జరిగే వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా పుట్ట రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, ముఖ్య అతిథులుగా హాజరై పుట్టరామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టరామ్ రెడ్డికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో, బీఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు నాగులు నాయక్,కల్వకుర్తి మున్సిపాల్టీ మాజీ ఛైర్మన్, సత్యం ,మాజీ మార్కెట్ చైర్మన్ విజీత రెడ్డి,వెల్దండ మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి,ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు శేఖర్,మాజీ ఉప సర్పంచ్ నరసింహ, పోలే అశోక్, వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి గుత్తి వెంకటయ్య,జ్యోతి నిరంజన్, మాజీ ఎంపిటిసి లింగం, రాములు, అంజి మాస్టర్, జంగిలి యాదగిరి, జంగిలి ఆనంద్, ప్రవీణ్, తుంగ శీను, టైలర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

అమనగల్ మున్సిపల్ లోని 12వ వార్డు కి చెందిన గాండ్ల అపర్ణ భర్త ప్రభాకర్ నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి సిమెంటు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా



**13 మంది యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించిన కంపెనీ ప్రతినిధులు**

**నిరంతర జాబ్ డ్రైవ్ లో పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుశీకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు ఉద్యోగం కుటుంబానికి భరోసా సమాజానికి అభివృద్ధి అనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్‌లను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి కల్పించడంతో పాటు యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 13 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కంపెనీ ప్రతినిధులు అభ్యర్థుల విద్యార్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్‌తో పాటు పలువురు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఓటు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**పరిశీలించిన తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామం బూతు నెంబర్ 23 లో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో 972 ఓట్లకు గాను మొత్తం ఓటర్ పత్రాలను పంపిణీ చేయడం జరిగింది అలాగే ఇప్పటివరకు రిటర్న్ 68 నమోదు పత్రాలను ఆన్లైన్ చేయడం జరిగింది.కార్యక్రమంలో సూపర్వైజర్ మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, చీపునుంతల మాజీ సర్పంచ్ బి ఎల్ ఓ బండి రఘుపతి, చిగునుంతల మాజీ ఉపసర్పంచ్ మిద్ద చెన్నకేష్, బి ఎల్ ఓ గుమ్మడి పుష్ప, గ్రామ వార్డు సభ్యులు ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది.

## మార్చాల లో మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో, ముఖ్య నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం మాట్లాడుతూ ప్రజా సేవలో అగ్రగామి. అలుపెరగని పోరాట యోధుడు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, దళిత, వెనుకబడిన, అణగారిన వర్గాల హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, వికలాంగుల హక్కుల కోసం పోరాట సమితి' ద్వారా వారు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతరం శ్రమిస్తూ, ఎందరికో ఆదర్శంగా నిలిచిన అన్న మంద కృష్ణ మాదిగ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.సేవా కార్యక్రమాల నిర్వహణమంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ పూర్తిస్థాయిలో అమలు జరిగే వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి రమేష్ ,ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మరియు నాయకులు అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్

**శాస్త్రీయంగా దర్యాప్తు చేయాలి: సీపీ అంబర్ కిశోర్ ఝూ**

అగ్ని ధార న్యూస్ గోదావరిఖనిజూలై7

నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ సూచించారు.మంగళవారం కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,డ్యూటీ మీట్ అనేది కేవలం అవార్డులు,రివార్డులు అందుకోవడానికి నిర్వహించే కార్యక్రమం కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి,రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునేందుకు ఇది ఉత్తమ వేదిక అని అన్నారు.పోటీల్లో గెలుపు,ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని,డ్యూటీ మీట్‌లో నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన మెళకువలను నేర్చుకునే అవకాశం ఈ డ్యూటీ మీట్ ద్వారా లభిస్తుందని చెప్పారు.శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల దర్యాప్తులోఅనుసరించాల్సిన



విధానాలపై సమగ్ర అవగాహనపెంపొందించుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో పోలీసులు తమ ఆలోచనలు, అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి డ్యూటీ మీట్‌లు దోహదపడతాయని తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరఫున హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్,క్రిమినల్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,రాత పరీక్ష, మెడికో-లీగల్,క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తారు.యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాల తనిఖీ,ప్రాంగణాల తనిఖీ,గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ అవగాహన,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు.డాగ్ స్క్వాడ్ పోటీలు విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల గుర్తింపు వంటి అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు గోపి, బాబూరావు,సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఆర్ఐలు దామోదర్,శేఖర్, మల్లేశం,పెద్దన్న, రమేష్‌తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో భద్రత, ఉత్పత్తి పరికరాల కొరత వెంటనే తీర్చాలి

**రూ.56 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని ఏఐటియుసి డిమాండ్**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, గనుల్లో నెలకొన్న ఉత్పత్తి, భద్రతా పరికరాల కొరతను తక్షణమే నివారించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆర్జీ-1 ఏరియాలోని గనులు, ఓసిపి-5, వివిధ విభాగాల అధికారులకు ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ.. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ బకాయిలు వసూలు కాకపోవడంతో పాటు, ఏడాది కాలంగా గనుల్లో అత్యవసర ఉత్పత్తి, భద్రతా పరికరాల కొరత తీవ్రంగా ఉందన్నారు. దీనివల్ల కార్మికులు ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రిల్




రాడ్లు, డ్రిల్ బిట్లు, చెమ్మసులు, డాగ్ నైల్స్, గిరిమిట్లు, సాంకేతిక సిబ్బందికి అవసరమైన పనిముట్లు, ట్యూబ్‌లైట్లు, అలాగే బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, క్యాప్‌ల్యాంపులు, క్యానిస్టర్లు, ప్రథమ చికిత్స కిట్లు, షాట్ ఫైరర్ కేబుళ్లు వంటి కీలక భద్రతా పరికరాలు అందుబాటులో లేవని తెలిపారు. విడిభాగాల కొరతతో ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటుండగా, పాత యంత్రాలతో పని చేయడం వల్ల కార్మికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, త్రైపాక్షిక భద్రతా సమావేశాల్లో పలుమార్లు సమస్యలను ప్రస్తావించినా పరిష్కారం లభించలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఉత్పత్తి, భద్రతకు అవసరమైన అన్ని పరికరాలను అత్యవసరంగా సమకూర్చడంతో పాటు కొత్త యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్‌బాబు, గండి ప్రసాద్, సిద్దమల్ల రాజు, ఎం. చక్రపాణి, దొంత సాయన్న, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, గొడిశెల నరేశ్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి

**లారీ డ్రైవర్, యజమానిపై హత్య కేసు నమోదు చేయాలి**
**: డా. దుర్గం నగేష్**
**కోట ఏసురత్నం కుటుంబానికి న్యాయం**
**జరిగే వరకు సమతా సైనిక్ దళ్ పోరాటం**

అగ్నిధార న్యూస్,( రామగుండం) :

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓసిపి-5 మైన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో న్యూ పోరాటపల్లికి చెందిన కాంట్రాక్టు కార్మికుడు కోట ఏసురత్నం మృతి చెందడం బాధాకరమని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్ అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి రూ.1 కోటి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమవారం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఏసురత్నంను ఓసిపి-5 మైన్ ముందు టీఎస్-22-టీ-2855 నంబర్ గల లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. 108 వాహనం ద్వారా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన సమాచారం అందుకున్న వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినప్పటికీ, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడం తీవ్ర విషాదకరమన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న నిర్లక్ష్య డ్రైవింగ్‌పై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని డా. దుర్గం నగేష్ కోరారు.నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న లారీ డ్రైవర్‌తో పాటు వాహన యజమానిపై హత్య కేసు సహా కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, బీమా సంస్థ, లారీ యజమాని సంయుక్తంగా రూ.1 కోటి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం లేదా శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న భారీ వాహనాల నిర్లక్ష్యంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ అండగా నిలుస్తాయని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టి న్యాయపోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డా. దుర్గం నగేష్ స్పష్టం చేశారు.మృతుడు కోట ఏసురత్నం కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్టకాలంలో అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# గజ్వేల్ బి ఆర్ ఎస్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి అక్రమ అరెస్టు అప్రజాస్వామ్యికం

**దుర్మార్గపు ప్రభుత్వం, నిర్బంధ వైఖరి నిరంకుశ వైఖరి మానుకోవాలని రేవంత్ రెడ్డిని హెచ్చరిక**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి శంకరంపేట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. వెంటనే స్పందించి వంటేరు ప్రతాప్ రెడ్డి చెట్ల గౌరవం రంగయ్యపల్లి గ్రామస్తులకు సంఘీభావం తెలిపిన మెదక్ మాజీ ఎమ్మెల్యే మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసుల నిర్బంధంలో ప్రజా సేకరణ చేయడం చాలా దుర్మార్గమన్నారు. వెంటనే ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ అక్కడి నుండి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పోలీసులను పెట్టి బలవంతంగా అరెస్ట్ చేయడానికి ఖండిస్తూ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు.కంపెనీ ఎక్స్టెన్షన్ కోసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సపోర్ట్ చేయడం అధికారులు వత్తాసు పలకడం చాలా దుర్మార్గమన్నారు. ప్రభుత్వం యొక్క నిర్బంధ వైఖరి నిరంకుశ వైఖరి మానుకోవాలని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మంగళవారం చేసిన సేకరణ ప్రజాభిప్రాయ సేకరణ కాదని ప్రజలను నిర్బంధించి అభిప్రాయ సేకరణ చేశారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజాస్థానం బతికే ఉందా అని ప్రశ్నించారు.మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీ వారు అక్రమంగా ప్లాంట్ నిర్మాణం చేసి రైతుల పొలాల్లోకి ప్లాంట్ నీటిని చేయడంతో రైతుల పొలాల్లో పంటలు పండకపోవడంతో రైతులు ఇబ్బంది పడడంతో అక్కడికి వచ్చిన కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారిని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి శంకరంపేట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెస్ అగర్వాల్ ఫ్యాక్టరీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, ఎమ్మెస్ అగర్వాల్ ఫ్యాక్టరీ నుండి వెలువడే బూడిద ద్వారా ప్రతిరోజు రెండు గ్రామాలలో పొగ మంచు వాతావరణం



ఉంటుందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు, ఎమ్మెస్ అగర్వాల్ ఫ్యాక్టరీ ద్వారా భూమి కలుషితమై, బోర్ వేసుకున్న పొల్యూషన్ కలుషితమైన నీరు వస్తుందని, పంటలను పండించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, కూరగాయలు పండించుకోలేని పరిస్థితి ఉందని పొల్యూషన్ తో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల యొక్క ఊపిరితితులు సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు ఏర్పడుతున్నాయని వెంట్రుకలు ఓడిపోతున్నాయని ప్రజలు ఫ్యాక్టరీ వలన నానా గోసాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గని కేటాయింపునకు కేంద్రం సానుకూలం

**కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి ఐఎన్‌టీయూసీ కృతజ్ఞతలు**
**సాయంత్రానికి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం**

అగ్ని ధార న్యూస్,( రామగుండం):



సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలు, దేశంలో పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణి సంస్థకే కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. దీనిపై అధికారిక ప్రకటన మంగళవారం సాయంత్రం వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఐఎన్‌టీయూసీ విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు, కొత్త బహిరంగ గనుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి, తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణి సంస్థకే కేటాయించనున్నట్లు స్వయంగా ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ నిర్ణయంపై ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు.సింగరేణి సంస్థ భవిష్యత్, కార్మికుల ఉద్యోగ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం ఎంతో కీలకమని పేర్కొన్న ఐఎన్‌టీయూసీ నాయకులు, తాడిచర్ల-2 బొగ్గు గని కేటాయింపునకు సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున, ఐఎన్‌టీయూసీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



**రిటైర్డ్ టీచర్ శ్యాంసుందర్ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**
**గ్రామంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు, గ్రామదేవతల పండుగలు నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ మురికి శ్యామ్ సుందర్ రావు,అరుణ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మాట్లాడుతూ, అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ దేవతలకు పండుగలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి దేవదేవుళ్ళ అనుగ్రహం ఉంటుందని కోరుకుంటూ, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం మురికి శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ గ్రామం లో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నదని కులమతాలకు అతీతంగా బొడ్రాయి ప్రతిష్ట గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం, సంతోషంగా ఉందని అందులో భాగంగా రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో మాకు అన్నదాన కార్యక్రమం చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ సుధాకర్, వార్డ్ సభ్యులు నాయకులు తండా శ్రీనివాస్ గౌడ్ స్వామి గౌడ్ బాలకృష్ణ గౌడ్ ఇంద్ర గౌడ్ ప్రతిష్ట మహోత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి శివలక్ష్మి


అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి శివలక్ష్మి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు.నియామక పత్రం అందుకున్న అనంతరం ఇమ్మడి శివలక్ష్మి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కష్టపడి పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి లకు తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్టపనలో పాల్గొన్న ద్యాప నిఖిల్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)




ఊర్కొండ మండలంలోని నర్సంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్ట మహోత్సవానికి పాల్గొని స్వామి వారి ఊరేగింపులో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాధారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ వర్కింగ్ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి ఈ సందర్భంగా నిర్వాహకులు ఆంజనేయ స్వామి ప్రతిమను బహుకరించి సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషా కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ నాయకులు గణేష్, శ్రీను, మధు రెడ్డి తదితరులు ఉన్నారు

# తీరినవాడికి తిరుపతి... తీరని వాడికి తిరుమలయ్య గుట్ట!

**వేలాది మంది భక్తులు నిత్యం దర్శించే పవిత్ర క్షేత్రానికి రోడ్డు కూడా కరువు**

**ప్రజల సొమ్ముతో కోట్ల భవనాలు... భక్తుల కోసం కొన్ని కిలోమీటర్ల రహదారి మాత్రం లేదా?**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**



ప్రజలకు సేవలందించేందుకు కోట్లాది రూపాయలతో కార్యాలయాలు, భవనాలు, క్వార్టర్లు నిర్మిస్తున్న ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం... వేలాది మంది భక్తులు నిత్యం దర్శించే వనపర్తి సమీపంలోని తిరుమలయ్య గుట్ట అభివృద్ధిని మాత్రం ఎందుకు విస్మరించాయనే ప్రశ్న భక్తుల నుంచి వ్యక్తమవుతోంది.ప్రధాన రహదారి నుంచి కేవలం రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆధ్యాత్మిక క్షేత్రానికి సరైన రహదారి లేక చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. దర్శనానికి వచ్చే భక్తులు ప్రమాదకరమైన దారిలో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు ఔషధ మొక్కలు, అరుదైన వృక్షాలతో ప్రసిద్ధి చెందిన ఈ కొండ ప్రకృతి అందాలతో ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తోంది. అయితే కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం విచారకరమని స్థానికులు పేర్కొంటున్నారు.ప్రతి నెల 7వ తేదీన భక్తులు స్వచ్ఛందంగా అల్పాహారం, చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తుంటే, ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా తమ బాధ్యతను గుర్తించాలని వారు కోరుతున్నారు.భక్తుల అభిప్రాయం ప్రకారం, చిన్న మొత్తంలోనే రహదారి నిర్మాణం చేపట్టి, తాగునీరు, విద్యుత్, విశ్రాంతి షెడ్లు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిస్తే ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.గ్రామీణాభివృద్ధి శాఖ, వనపర్తి మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తిరుమలయ్య గుట్టకు రహదారి నిర్మాణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.దేవాలయాల అభివృద్ధి అంటే కేవలం పెద్ద పుణ్యక్షేత్రాలే కాదు,ప్రజలకు అందుబాటులో ఉన్న స్థానిక ఆధ్యాత్మిక క్షేత్రాల పరిరక్షణ కూడా ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని స్థానికులు ఆశిస్తున్నారు.

# వంద శాతం రాయితీపై అధిక సాంద్రత పత్తి విత్తనాలు

**ముఖ్యతిథిగా గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ ఎంసీపీ 2026-27 కార్యక్రమంలో భాగంగా అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతి హెచ్డీప్స్ కింద రైతులకు వంద శాతం రాయితీపై పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జగదేవ్‌పూర్ రైతు వేదికలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు అధిక సాంద్రత పత్తి సాగు హెచ్డీప్స్ పద్ధతిని అవలంబించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టాలని, పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ పథకం ద్వారా మండలానికి 600 ఎకరాలకు 3600 కాటన్ విత్తన పాకెట్లు అందుబాటులోకి వచ్చినాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. పత్తి సాగులో సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, చీడపీడల సమగ్ర యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓలు, ప్రజాప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ కొన్యాల బాలకృష్ణ బత్తిని మల్లేశం రెడ్డి మాజీ సర్పంచ్ వార్డు నెంబర్లు ఆంజనేయులు వెంకటేష్ ఎండీ అజీజ్ కొంపల్లి కర్ణాకర్ దయాకర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వప్రయోజనాల కోసమే ప్రాజెక్టు నిర్మాణం..

**ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వాన కాలంలో కూలిపోయే ప్రాజెక్టులు బిఆర్ఎస్ కట్టినవి..**

**రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనివే..**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని తెలిపారు. రైతులకి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి ఎట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లి కి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాలేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నీళ్లను కింది నుండి పైకి ఎత్తిపోసే ప్రాజెక్ట్ కెసిఆర్ ఇంజనీర్ అవతారం ఎత్తి నిర్మించారని ఆ ప్రాజెక్టు నాలుగు నుండి ఐదు సంవత్సరాల కాలంలో ఒక సంవత్సరానికి 180 టీఎంసీల చొప్పున నీళ్ళు ఎత్తి పోసారని అబదప్పు మాటలు చెప్పి పబ్బం గడిపారు అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 900 టీఎంసీల నీరును పోయాల్సి ఉండగా 74.5 టిఎంసిల నీళ్లను మూడు ప్రాంతాలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లిఫ్ట్ ల ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేసి ఎల్లంపల్లి లో ఉన్న 40 టీఎంసీల నీరును కలుపుకొని కేవలం 114 టీఎంసీల నీళ్లను ఐదు సంవత్సరాలలో ఎత్తిపోసారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ మానస పుత్రిక అని, ప్రపంచంలో ఎనిమిదో వింత అని సొంత బస్సులలో రైతులను, ప్రజలను తరలించి టూరిజం ప్రాజెక్టుగా చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాళేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడు లేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. మీ పాలనలో ఎండాకాలంలో ప్రాజెక్టులు మొదలుపెడితే వానకాలంలో కూలిపోయే పరిస్థితిలో నెలకొన్నాయని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. హుస్సేమియా వాగులపై నిర్మాణం చేసిన చెక్ డ్యాముల సైతం కూలిపోయాయి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలను బయట పెడుతుంటే అప్పటి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబుని అడ్డుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీ వరిదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని నాగార్జునసాగర్, పులిచింతల, హుస్సేన్ సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు లోయర్ మానేరు ఏకశిలా, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమయ్యాయని ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మా ప్రాంతాల నుండి నీళ్లు తీసుకుపోయి మీరు ఈ ప్రాంతంలో వాడుకున్నదీ నిజం కాదా అని ప్రశ్నించారు. పెద్దపల్లి టేలెంట్ ప్రాంతం పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఎండిపోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలను ప్రజలకు చెప్పడం మానేసి అవసరమైన సలహాలు సూచనలు అందించాలే తప్ప మోసపు మాటలు చెప్పడం మానుకోవాలని అన్నారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సశ్యామలమవుతుందని అబద్ధపు మాటలు చెప్పారే తప్పా ఈ ప్రాంతానికి నీరు అందించిన దాఖలాలు లేవన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య బిరుదు రాధాకృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ప్రకాష్ రావు, మల్లారెడ్డి, సారయ్య గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును కాపాడాలి

**తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ.**

**అగ్నిధారన్యూస్ హనుమకొండ**

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నెలల నుండి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ జరుగుతున్న సందర్భంలో రాజకీయ పార్టీల కార్యకర్తలు, పౌర సమాజం, యువజన సంఘాలు, విశ్రాంత ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక చైతన్య సంస్థలు, వేదికలు, వాకర్ సంఘాలు, అత్యంత జాగ్రత్తతో 18 సంవత్సరాల పైబడిన యువతీ యువకుల నుండి అత్యంత వృద్ధులైన వారి ఓట్లను కాపాడవలసిన బాధ్యతను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్బులో ఎస్ ఐ ఆర్ సమస్యలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ధనవంతులు ఓటు హక్కును, ఉపయోగిస్తారని కేవలం పేద వర్గాలు మాత్రమే ప్రభుత్వాల తలరాతలు నిర్ణయిస్తారని అలాంటి ఓట్లు జాబితా నుండి గల్లంతు కాకూడదని అన్నారు. సంక్లిష్టమైన ఓటర్ నమోదు ఫారం నింపే అవగాహన లేని ఓటర్లు అత్యధికంగా ఉన్న విషయాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారులు, నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ జనాభాలో 15 శాతం ఉన్న వృద్ధుల ఓట్లు, ఆర్థికంగా సామాజికంగా పేద వర్గాల ఓట్లు ప్రజాస్వామ్యం మనగడకు కీలక పాత్ర పోషిస్తాయని విషయాన్ని ఎలక్షన్ అధికారులు, సిబ్బంది పౌర సమాజం నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. పేద వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకే రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం వ్యవస్థల నిర్మాణం జరిగిందని అందులో ఓటర్ల జాబితా సవరణ అత్యంత ప్రాధాన్యత కలిగిందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారని, అందుకే పేదలు, దనికులు అక్షరాస్యులు నిరక్షరాస్యులు అనే విచక్షణ లేకుండా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి పౌరునికి అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని అన్నారు. దేశంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నడుస్తున్న క్రమంలో అనేక అవకతవకలు వాస్తవ ఓటర్లను ఓటర్ల జాబితాలో కనిపించకుండా పోయిన కథనాలు ఎన్నో బీహార్ పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో చోటు చేసుకున్నాయని కథనాలు అనేకం వెలువడ్డాయని అన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమాలలో జరిగిన అక్రమాలతో కొన్ని రాష్ట్రాలలో పార్టీల తలరాతలు కూడా మారాయని పత్రికలు, ఇతర మీడియా సంస్థలు ప్రజాస్వామ్యవాదులు గగ్గోలు పెడుతున్న విషయాలను విస్మరించరానివని అన్నారు. గ్రామాల నుండి పట్టణాలకు పట్టణాల నుండి నగరాలకు లక్షలాదిమంది ఓటర్లు పౌరులు ఉద్యోగ ఉపాధి రీత్యా వలసలు వెళుతున్న పరిస్థితులలో ప్రత్యేక ఓటరు నమోదులో తప్పిపోయే ప్రమాదం కూడా పొంచి ఉందని ఓటర్ ఫామ్స్ నింపడానికి సరైన అవగాహన లేని ఓటర్లు అత్యధికంగా ఉన్న మన సమాజంలో ఎన్నికల సమయానికి పేదల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు6సుధాకర్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం లేకపోవడం వల్ల జరిగే అనర్ధాలు అవకతవకలు చోటు చేసుకుంటాయని పౌర సమాజం జాగ్రత్తగా సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థలను రాజ్యాంగ హక్కులను కాపాడడానికి అన్ని పౌర సంఘాలు చైతన్యంతో నిబద్ధతతో కృషిచేయాలని అన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు ప్రదేశాలలో ఉన్న ఓట్ల తొలగింపు లాంటివి చేసినప్పటికీ వాస్తవిక ఓటర్లకు అన్యాయం జరగకూడదని ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడకూడదని అందులో పౌర సమాజమే ప్రముఖ పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బొమ్మినేని పాపిరెడ్డి, బి.సి ముస్లిం అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజ్ మహ్మద్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వీరమల్ల బాబురావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, శాంతి సంఘం నాయకులు దొమ్మాట ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**



స్థానిక మండల కేంద్రంలో గల గ్రంధాలయాన్ని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారుముల్ల కనక లక్ష్మి తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా రిజిస్టర్లు మరియు ప్రతిరోజు ఎంత మంది గ్రంథాలయానికి విచ్చేసి వినియోగించుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు అనంతరం నూతన గ్రంథాలయానికి స్థలం కోసం కమాన్పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మెమోరండం అందించారు వెంటనే సర్పంచ్ స్పందించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి స్థలాన్ని ఇప్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కమాన్పూర్ లో ని యువత గ్రంథాలయాన్ని కి విచ్చేసి రాబోవు రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు ఇవ్వబోతున్నందున యువత గ్రంథాలయంలో కాంపిటీషన్ బుక్స్ ను వినియోగించుకుని ఉద్యోగాలు పొందాలని యువతకు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి తెలియజేశారు ఈ కార్యక్రమంలో శాఖ గ్రంధాలయం ఇంచార్జ్ మస్తాన్ బి పాల్గొన్నారు

# గురుకులాల జోలికి వస్తే ఊరుకోం

**గజ్వేల్ మండల్ విద్యార్థి విభాగం అధ్యక్షులు: పంగ మోహన్ బాబు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**



గజ్వేల్ పట్టణం కెసిఆర్ తీసుకువచ్చిన విద్య వ్యవస్థ విధానాన్ని రద్దు చేయడానికి రేవంత్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా కండిస్తున్నామని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో కెసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా వెలుగులోకి తీసుకువచ్చిన గురుకులాల రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలని ఎండగట్టడానికి అన్నీ విద్యార్థి సంఘాలు సిద్ధంగా ఉన్నామని ప్రపంచ విద్యావేత్త అంబేద్కర్ చూపిన బాటలో ఎస్సి, ఎస్టీ, బీసీ, తదితర అట్టడుగు వర్గాల పేదలకు విద్యను అందించడమే లక్ష్యంగా కెసిఆర్ నేతృత్వంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1,023 గురుకులాలను ఏర్పాటు చేసిందని , 5వ తరగతి నుంచి ప్రారంభించి అంచెలంచెలుగా ఇంటర్మీడియట్ వరకు విస్తరస్తూ వచ్చింది, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను నెలకొల్పింది వీటి ధ్వార దాదాపు ఏటా 6.50 లక్షల మందికి పైగా విద్యార్థులు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించి దేశానికే ఆదర్శనంగా నిలిచిన తెలంగాణను ఇదే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహారిస్తున్న ఈ రేవంత్ రెడ్డి కి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించడానికి చేతకాని రేవంత్ అదే విద్యాశాఖలో అవగాహన లేని కుట్రపూరిత పన్నాగాలు చేస్తున్నారని కెసిఆర్ పై ఈర్షను విద్యార్థులపై పగ రూపంలో చేస్తున్న కుట్రలను ఎండగట్టేందుకు విద్యార్థి సంఘాలు అన్నీ కార్యాలయాలను ముట్టడించే ధోరణికి రాకముందే, మీ అవిటి బుద్ధిని వెనుకకు తీసుకోవాలని కోరుకుంటున్నామని హెచ్చరించారు.లేని ఎడలా మరో సారి విద్యార్థి ఉద్యమాల మంటలు చూస్తారని హేచ్చరిస్తున్నాము.విద్యార్థుల భవిష్యత్ మీద రాజకీయం చేసే మీ వంకర బుద్ధికి త్వరలోనే స్వస్తి పలికే రోజు వస్తుందని ముందుగానే హెచ్చరిక చేశారు.

# మూడు రోజులు నీటి సరఫరా బంద్

**పెద్దపల్లి, శ్రీరాంపూర్ ఓదెల మండలాలలో**

**తాగునీటి సరఫరా నిలిపివేత...**

**ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్.**

**అగ్నిధారన్యూస్ ?పెద్దపల్లి, జూలై-07:**

?పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట వద్ద బల్క్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా పెద్దపల్లి, శ్రీరాంపూర్, ఓదెల మండలాలకు, పెద్దపల్లి మున్సిపాలిటీకి జూలై 08, నుండి జూలై 10, వరకు తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?గౌరెడ్డిపేట వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనుల నిమిత్తం ఈ మూడు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, దీనివల్ల ఆయా ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలు ప్రత్యామ్నాయంగా స్థానిక బోర్ వెల్స్ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com